JANASAMAYAM FORTNIGHTLY TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి : 01 సంచిక : 10 1-15 సెప్టెంబర్ 2026 ఎడిటర్: యాదమ్మ పేజీలు : 52 వెల : 20/-



# ఖానాపూర్‌లో రిసర్వే పనులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కుష్బూ గుప్తా



జడ్చర్ల, (జనసమయం విలేకరి): జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి గ్రామంలో కొనసాగుతున్న రిసర్వే పనులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా గ్రామంలో కొనసాగుతున్న భూముల రిసర్వే పనులను సంబంధించిన పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థులు రిసర్వే ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని కోరారు. రిసర్వే ద్వారా భూముల వివరాలు, హద్దులు స్పష్టంగా నమోదవుతాయని, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలను నివారించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థులు తమ భూములకు సంబంధించిన సరైన వివరాలను అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం ఖానాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. గుడ్లు, ఇతర పౌష్టికాహారం విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ విద్యుత్, లైటింగ్, ఫ్యాన్ల సమస్యలను గుర్తించారు. వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. దీంతో సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని సర్పంచ్, గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.





TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 10 1-15 సెప్టెంబర్ 2026 పేజీలు : 52 వెల : 20/-

## లోపల పేజీలో....


| | |
|---|---|
| లక్ష మంది పాలిటెక్నిక్ | 6 |
| కాంట్రాక్టర్ గా కాదు కూలోడిగా | 11 |
| కొండ పై వేటు | 15 |
| మాట్లాడితే వివాదం | 17 |
| కారు గేరు మార్పు | 23 |
| కమలం వైపు | 24 |
| తెలంగాణ కాంగ్రెస్‌లో కయ్యం | 26-27 |
| అధ్యక్షా పదవులు | 30 |
| గులాబీ భరోసా | 33 |
| ఫాస్టాగ్ నుంచే నేరుగా | 34 |
| కేంద్ర నిధులు | 35 |
| రాజ్యాంగం | 40-43 |
| సాహిత్యం | 44 |
| ఆరోగ్యం | 46 |
| క్రీడలు | 48 |
| సినిమా | 49 |


Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

## సంపాదకీయం

# మోదీ మాస్టర్ స్ట్రోక్!

భారత రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసే కీలకమైన 'జమిలి ఎన్నికల' విధానంపై మరోమారు చర్చ మొదలైంది. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమ సర్కారు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల శాసన సభ ఎన్నికలను కలిపి నిర్వహించడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. భారత ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకురావాలనే ప్రయత్నం కొన్ని నెలలుగా కొనసాగుతోంది. లోక్‌సభ, విధానసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే 'వన్ నేషన్?వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చర్చలు తీవ్రమవుతున్నాయి. కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి ఇటీవలి అప్‌డేట్‌లో స్టేక్‌హోల్డర్లలో అధిక శాతం మద్దతు ఉందని, 2034కు బదులు 2029లోనే అమలు చేయవచ్చని సూచించారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అయింది. జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి ప్రకారం, ఇప్పటివరకు సంప్రదించిన సివిల్ సొసైటీ, నిపుణులు, వివిధ సంస్థల్లో సుమారు 99 శాతం మంది జమిలి ఎన్నికలకు అనుకూలంగా మాట్లాడారు. కమిటీ పలు రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. రాజ్యాంగ సవరణ 2028లోగా పూర్తయితే, 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు కొన్ని విధానసభలను కలిపి నిర్వహించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కీలకం. కొన్ని రాష్ట్రాలు తమ అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేసి చక్రం సరిపోల్చుకుంటే మరింత సులభమవుతుంది. దేశంలోని 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా అధికారంలో ఉన్నది. మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. అలా మొత్తంగా 22 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలు జరుగడానికి ముందే ఎన్డీయే పాలిత 11 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే మరో నాలుగు ఎన్డీయే రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగతా ఏడు ఎన్డీయేపాలిత రాష్ట్రాల ఎన్నికలు 2030-31 మధ్య జరుగనున్నాయి. దీంతో జమిలి ఎన్నికల కోసం తమ రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పాలనను వెనక్కి కానీ ముందుకు కానీ జరుపుకునేందుకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని ఎన్డీయే సర్కారు భావిస్తున్నది. 2029లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో 'జమిలి' ప్రక్రియకు పెద్దగా ఇబ్బందులు ఎదురు కావడం లేదు. అయితే 2028లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, త్రిపుర, తెలంగాణ, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం అసెంబ్లీల గడువు ముగుస్తున్నది. జమిలి ఎన్నికల కోసం ఆయా అసెంబ్లీల కాలాన్ని 5 నెలల నుంచి ఏడాది వరకు పొడిగించాల్సి ఉంటుంది. ఇక బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల గడువు 2030-31లో ముగియనున్నది. వాటి గడువును ఒకటి నుంచి రెండేండ్లు తగ్గించాల్సి వస్తుంది. అయితే, ఇంతటి భారీ సంస్కరణకు పార్లమెంట్ శాసనపరమైన మార్పులు చేయడంతో పాటు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరమవుతుంది.

V. Yadamma

# ఫ్యూచర్‌సిటీ రియల్ ఎస్టేట్ జోరు



హైదరాబాద్, భారత్ ఫ్యూచర్‌సిటీలో రియల్ ఎస్టేట్ భూం నడుస్తోంది. ముఖ్యంగా భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం కేటాయించిన 121 చదరపు గజాల ప్లాట్లకు డిమాండ్ పెరుగుతోంది. గతంలో సుమారు రూ.5 లక్షలకు అమ్ముడైన ప్లాట్లు ప్రస్తుతం రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పలుకుతున్నాయి. ఫ్యూచర్‌సిటీ కార్యాలయం ప్రారంభం, పరిసరాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ కార్యకలాపాల పెరుగుదలతో ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మీర్‌ఖాన్‌పేట–ముచ్చర్ల గ్రామాల మధ్యలో దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణమవుతోంది. దీంతో ఆ ఏరియాలో భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయి. ప్రస్తుతం ఫ్యూచర్‌సిటీలో భూ నిర్వాసితుల కోసం ప్రభుత్వం కేటాయించిన లే–అవుట్లు, స్థలాలకు గిరాకీ పెరుగుతోంది. ఫ్యూచర్ సిటీకి భూములిచ్చిన 6 వేల మంది రైతులకు ప్రభుత్వం అభివృద్ధి చేసిన లేఅవుట్లను కేటాయించింది. నిర్వాసితులకు ఎకరాకు రూ.8 లక్షల పరిహారంతో పాటు 121 చదరపు గజాల ఓపెన్ ప్లాట్లు ఇచ్చింది.మీర్‌ఖాన్‌పేట్, పంజాగూడ, కుర్మిద్ద, తాటిపర్తి, మేడిపల్లి, నానక్‌నగర్, ముచ్చర్ల గ్రామాల్లో నివసిస్తున్న రైతుల నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ కోసం ప్రభుత్వం రెండు దశల్లో భూములను తీసుకుంది. ఆయా గ్రామాల ప్రజలకు పంజాగూడ రెవెన్యూ పరిధిలో లేఅవుట్లు డెవలప్ చేసింది. దాదాపు 6 వేల మంది రైతులకు ఓపెన్ ప్లాట్లు కేటాయించింది. రైతుల పిల్లలు చదువుకునేందుకు వీలుగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల స్కూల్ సైతం ప్రభుత్వం నిర్మిస్తోంది. అయితే అక్కడి లే–అవుట్‌లో ఇళ్లు కట్టుకునేందుకు కొందరు సుముఖంగా లేరు. ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం, ప్లాట్ అమ్మితే వచ్చే డబ్బుతో హైదరాబాద్ దగ్గర్లో భూములు కొనాలని నిర్ణయించారు. ఒకరిద్దరు రైతులు ఏడాది క్రితం విక్రయించగా.. 121 చదరపు గజాల ప్లాటు రూ.5 లక్షలకు అమ్ముడయ్యింది.తాజాగా రియల్ ఎస్టేట్ పుంజుకుంది. ఫ్యూచర్‌సిటీ కార్యాలయం రెండు నెలల క్రితం ప్రారంభమవగానే.. ప్లాట్ల ధరలు అమాంతం పెరిగాయి. ఫ్యూచర్‌సిటీ పరిసర ప్రాంతాల్లో నిన్న మె?న్నటి వరకు చదరపు గజం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకూ ధర పలకగా.. నిర్వాసితులకు ఇచ్చిన ప్లాట్ల ధర అనూహ్యంగా పెరిగింది. రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ ఒక్కో ప్లాటు అమ్ముడవుతోంది. అంటే దాదాపు 10 వేల నుంచి రూ.23 వేల వరకు గజం పలుకుతోంది. జులైలో ఒక రైతు తన ప్లాటును రూ.28 లక్షలకు విక్రయించారు. ఆ ప్లాట్లను కొంటే భవిష్యత్తులో మౌలిక సదుపాయాలు వేగంగా సమకూరుతాయన్న అంచనాతో కొందరు వాటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూములు కొనే ఆర్థిక స్థోమత లేని వారు భవిష్యత్ పెట్టుబడిగా ఫ్యూచర్ సిటీలో స్థలాలు కొనేందుకు రెడీ అవుతున్నారు.

# లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ రెడ్డి చెలగాటం:

## సెప్టెంబర్ 7లోగా జీవో రద్దు చేయకపోతే లక్ష మందితో సెక్రటేరియట్ ముట్టడి.

## విద్యార్థులపై పోలీసుల నిర్బంధం దుర్మార్గం..

## మాజీ మంత్రి హరీశ్ రావు




జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు సంఘీభావం తెలిపారు. కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా అదే పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిగా విద్యార్థులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి పాలన చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను తీసుకెళ్లి ఐటీఐలతో కలుపుతామంటూ స్కిల్ యూనివర్సిటీకి అప్పగించాలని చూస్తున్నారు. అసలు స్కిల్ యూనివర్సిటీ అనేది పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో నడిచే ఒక ప్రైవేటు సంస్థ. దానికి కేవలం మూడేళ్లు మాత్రమే ప్రభుత్వం మద్దతు ఇస్తుంది, ఆ తర్వాత పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆ యూనివర్సిటీ చట్టంలోనే స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రంలో 113 పాలిటెక్నిక్ కళాశాలలు ఉంటే, అందులో 59 ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారు. దీని వల్ల లక్ష మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతోంది. రేవంత్ రెడ్డికి పిల్లల భవిష్యత్తు కన్నా పాలిటెక్నిక్ ఆస్తుల మీదే కన్ను పడింది. సుమారు వేల కోట్లు విలువ కలిగిన ఆ ప్రభుత్వ భవనాలు, భూములను బ్యాంకుల్లో కుదవపెట్టి అప్పులు తేవడానికే ఈ కుట్రలు చేస్తున్నారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు, రేవంత్ రెడ్డి కేవలం భూముల చుట్టే తిరుగుతున్నాడు. పాలిటెక్నిక్ విద్యార్థులు అంటే కేవలం బ్లూ కాలర్ జాబ్స్ చేసేవాళ్లు కాదు, వైట్ కాలర్ జాబ్స్ కూడా చేసే సత్తా ఉన్నవాళ్లు. నేను ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు డిప్లొమా చేసిన వాళ్లు ఏఈ లుగా పనిచేశారు. రాష్ట్రంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, వాటర్ వర్క్స్ ఇంజనీర్లలో సగం మంది మన పాలిటెక్నిక్ విద్యార్థులే. ప్రస్తుతం విద్యార్థులు రూ.15 వేలు ఫీజు కడితే పాలిటెక్నిక్ విద్య పూర్తవుతుంది. ఆ తర్వాత నేరుగా ల్యాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ చదువుకుంటారు. ఇప్పుడు స్కిల్ యూనివర్సిటీలో కలిపితే ఆ ల్యాటరల్ ఎంట్రీ అవకాశాన్ని కోల్పోతారు. ప్రభుత్వ కళాశాలల్లో చదవాల్సిన పిల్లలు ప్రైవేటులోకి ఎందుకు పోవాలి? రేపు స్కిల్ యూనివర్సిటీలోకి

వెళ్తే ఫీజులు పెరగవని గ్యారెంటీ ఏంటి? ఫీజు రియంబర్స్మెంట్ వస్తుందా? మూడు సంవత్సరాల తర్వాత మీరే వ్యాపారాలు చేసి కళాశాలలు నడుపుకోండని చట్టంలో చెబుతున్నప్పుడు భవిష్యత్తుకు భరోసా ఎక్కడుంటుంది? ఇది ఒక కళాశాల పోరాటం కాదు, లక్ష మంది విద్యార్థుల పోరాటం. ఢిల్లీలో నీట్ పరీక్షపై జెన్‌-జీ తరహా ఉద్యమిస్తే ఏకంగా కేంద్ర మంత్రే రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ చిచ్చు రేపు తెలంగాణలో కూడా రగులుతుంది. గత 20 రోజులుగా జీవో 97 రద్దు చేయాలని పోరాడుతున్న విద్యార్థుల దీక్షకు నా సెల్యూట్. విద్యార్థులపై పోలీసుల ప్రవర్తన అత్యంత దుర్మార్గంగా ఉంది. మహబూబాబాద్‌లో నిరసన తెలుపుతున్న ఒక విద్యార్థి గొంతును ఓ సీఐ పట్టి పిసికాడు. పాలిటెక్నిక్ విద్యార్థులేమైనా టెర్రరిస్టులా? సూర్యాపేటలో ఒక విద్యార్థిని అరెస్ట్ చేస్తే అమ్మాయిలంతా వెళ్లి పోలీసులను చుట్టుముట్టి విడిపించుకొచ్చారు. జెన్‌-జీ అంటే కేవలం రీల్స్, వీడియోలు చేసుకునే వారు కాదు, అవసరమైతే రోడ్డెక్కి భవిష్యత్తును కాపాడుకునే పోరాట యోధులు అని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలి. లక్షమంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఒకటై కదిలితే ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌లో అడుగు పెట్టగలరా.. సెప్టెంబర్ 7వ తేదీన అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యేలోపు జీవో 97ను రద్దు చేయాలి. లేదంటే లక్ష మంది విద్యార్థులకు అండగా, పూర్వ విద్యార్థిగా బీఆర్ఎస్ పక్షాన నేను ముందుండి పోరాడుతాం. అవసరమైతే అందరినీ కలుపుకుని సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో డ్రామాలు ఆపాలి. ఇది పోరాడుతున్న విద్యార్థులపై నీళ్లు చల్లి, ఉద్యమాన్ని నీరుగార్చే దొంగ కమిటీ. పాలిటెక్నిక్ విద్యను ప్రభుత్వం ఆధీనంలోనే ఉంచి నడపాలి. భూములు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి ఉర్దూ యూనివర్సిటీలో 50 ఎకరాలు, హెచ్‌సీయూలో 400 ఎకరాలు, అగ్రికల్చర్ యూనివర్సిటీలో 200 ఎకరాలు గుంజుకున్నావు. టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్ బోర్డు ఆస్తులు సరిపోలేదా రేవంత్ రెడ్డి? ఇప్పుడు పాలిటెక్నిక్ ఆస్తులు కావాలా? ఢిల్లీలో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాగే పాలిటెక్నిక్ కళాశాలలను యూనివర్సిటీల్లో కలపాలని చూసి ఫెయిల్ అయ్యారు, తిరిగి ఉపసంహరించుకున్నారు. ఇక్కడ కూడా తక్షణమే జీవోను రద్దు చేయాలి. అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కింద మూడు రూపాయలు ఇవ్వడం చేతకాని రేవంత్ రెడ్డి, రేపు ప్రైవేటు యూనివర్సిటీలో రక్షణ కల్పిస్తాడంటే నమ్మకం ఏంటి.. ఈ ప్రభుత్వంలో ఒక మంత్రి మాట్లాడుతూ.. రేపు మా ప్రభుత్వం వస్తుందో లేదో, నేనే మళ్లీ గెలుస్తానో లేదో గ్యారెంటీ లేదు అని స్వయంగా అన్నారు. ఏ మంత్రి ఏం మాట్లాడుతున్నాడో, ఎవరికి ఏ నోటీసులు వస్తాయో, అసలు ఈ గవర్నమెంట్ ఎన్ని రోజులు ఉంటుందో వాళ్లకే నమ్మకం లేదు. ఇక పీపీపీ యూనివర్సిటీ కింద విద్యార్థుల భవిష్యత్తుకు వీళ్లేం గ్యారెంటీ ఇస్తారు.. ఈ నిరుద్యోగులు, విద్యార్థులు ప్రభుత్వానికి శత్రువులు కాదు. విద్యార్థులారా.. మీ హక్కుల కోసం బహిరంగంగా పోరాడండి. జెన్‌-జీ సత్తా ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలిసొచ్చేలా చేయండి, మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. నేను, కేటీఆర్ విదేశాలకు వెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తుందంటూ సీఎం రేవంత్ రెడ్డి కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. ఆయన తలకాయ్ ఉండి మాట్లాడుతున్నారో, లేక అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. నేను గానీ, కేటీఆర్ గానీ కేవలం ఎమ్మెల్యేలం మాత్రమే. ఒక ఎమ్మెల్యే విదేశాలకు వెళ్లడానికి కేంద్రానికి ఎలాంటి దరఖాస్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. కేవలం ముఖ్యమంత్రి లేదా కేంద్ర మంత్రుల హోదాలో విదేశాలకు వెళ్లినప్పుడు మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలి. ఈ కనీస విషయం కూడా తెలియకుండా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆగం చేయొద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం.

# కమలం పార్టీకి పొలిటికల్ స్పేస్

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు అధికారమిచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఎదుర్కొంటున్న సవాళ్లు, అంతర్గత విభేదాలు, పరిపాలనాపరమైన ఇబ్బందులతో ప్రజల్లో కొంత అసంతృప్తి మొదలవుతోంది. ఇటు బీఆర్ఎస్ ప్రాభవం కోల్పోతుండటం, అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండటంతో.. కమలం పార్టీకి స్పష్టమైన పొలిటికల్ స్పేస్ లభించింది. కానీ, ఈ సువర్ణ అవకాశాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవడంలో తెలంగాణ బీజేపీ తీవ్రంగా తడబడుతోంది .మీరు కేసీఆర్ పదేళ్ల పాలన చూశారు, కాంగ్రెస్ మార్పు పాలననూ చూస్తున్నారు.. ఒక్కసారి కమలానికి అవకాశం ఇవ్వండి అనే బలమైన నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటినప్పటికీ, ఆ ఉత్సాహాన్ని రాష్ట్ర స్థాయి అధికారం దిశగా మళ్లించే సమిష్టి వ్యూహం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కేవలం ఢిల్లీ పెద్దల ఇమేజ్, మోదీ చరిష్మాపైనే ఆధారపడటం తప్ప.. స్థానిక నాయకత్వం ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని నింపలేకపోతోంది. కేవలం ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపడం మాత్రమే సరిపోదు. తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే ప్రణాళికను దాన్ని నడిపించే ఒక ఫేస్ ను చూపిస్తేనే ప్రజలు జాతీయ పార్టీలకు ప్రాంతీయ స్థాయిలో ఓటేస్తారని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ బీజేపీకి ఉన్న ప్రధాన లోపం.. స్పష్టమైన సీఎం ఫేస్ లేదా తిరుగులేని ఒకరిద్దరు బలమైన నాయకులు లేకపోవడం . గతంలో బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అగ్రెసివ్ హిందూత్వ, నిరసనలతో కేడర్‌లో పీక్ లెవెల్ జోష్ ఉండేది. ఆ తర్వాత జి.



కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్ వంటి అగ్రనేతలు ఉన్నప్పటికీ.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా గ్రూపు రాజకీయాలు సాగుతున్నాయనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల అధికార కాంగ్రెస్‌పై లేదా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఒక్కటిగా దాడి చేయలేకపోతున్నారు.పశ్చిమ బెంగాల్‌లోని దీదీ కోటను బద్దలు కొట్టడానికి బీజేపీ ఎలాగైతే అగ్రెసివ్ కేడర్ పాలిటిక్స్ చేసిందో, తెలంగాణలోనూ అలాంటి బెంగాల్ తరహా పోరాట వ్యూహం అవసరమనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అక్కడ కమలం పార్టీ ప్రతీ పంచాయతీ, ప్రతీ వార్డు స్థాయి వరకు వెళ్లి కేడర్‌ను నిర్మించి, అధికార పార్టీ దాష్టీకాలను ధైర్యంగా ఎదుర్కొంది. కానీ తెలంగాణలో ప్రెస్ మీట్లు, కరపత్రాల పంపిణీ, ఢిల్లీ పర్యటనలకే పరిమితమవుతున్నారు తప్ప.. ప్రజల తరఫున సుదీర్ఘకాలం పాటు రోడ్డెక్కి పోరాడే పాదయాత్రలు, ధర్నాలు కరువయ్యాయి. బీజేపీ పై సామాన్య ప్రజల్లో ఉన్న మరో అనుమానం.. బీఆర్ఎస్ – బీజేపీ ఒకటేనా? అనే పాత ప్రచారం. ఈ నెగెటివ్ ఇంప్రెషన్‌ను పూర్తిస్థాయిలో తుడిచిపెట్టేలా బీజేపీ గ్రౌండ్ లెవెల్‌లో నమ్మకాన్ని కలిగించలేకపోయింది.

# కమీషన్ల కోసమే సామాన్యుల ఆస్తులు నిషేధిత జాబితాలోకి..

-**22ఎ భూముల వ్యవహారంలో ఏ-1 రేవంత్ రెడ్డి, ఏ-2 పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

-**దరఖాస్తుల పేరుతో కార్యాలయాల చుట్టూ జనం ఎందుకు తిరగాలి?**

-**సీఎం తమ్ముడికి కోట్ల విలువైన భూములు.. ప్రజల ఆస్తులేమో నిషేధిత జాబితాలో పెడతారా?**

-**రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు.. ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైంది.**

-**22ఏ నిషేధిత జాబితా అక్రమాలపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, శ్వేతపత్రం విడుదలచేయాలి.**

-**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి.**

-**బాధితుల పక్షాన సెప్టెంబర్ 7న అసెంబ్లీ దద్దరిల్లేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం.**



హైదరాబాద్;కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ నిషేధిత భూముల సమస్యతో ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన.. బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, 22ఎ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్....98 శాతం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారు?22ఏ జాబితాలో పెట్టడం ప్రభుత్వం చేసిన తప్పు. ఆ తప్పును సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో కార్యాలయాల చుట్టూ సామాన్య ప్రజలు ఎందుకు తిరగాలి? లక్షలాది ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టి వాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేసి ప్రజలను శిక్షిస్తారా?58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి స్ప్రింగ్ ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ఏలో చేర్చడం తుగ్లక్ చర్య కాక మరేమిటి..ప్రభుత్వంలో పని కావాలంటే లంచాలు చెల్లించాల్సిందే అన్నట్లుగా ముఖ్యమంత్రి, పొంగులేటి

ఏజెంట్లు వసూళ్లకు దిగారు. మహబూబ్ నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, ఫ్లాట్‌కు 30 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగానే వాపోతున్నారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన ఒక బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అంటూ చుట్టూ తిప్పించుకుని.. చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని పరోక్షంగా బెదిరిస్తున్నారు. ఈ 22ఏ కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉంది. దీనికి ఏ-1 రేవంత్ రెడ్డి, ఏ-2 పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. 50-50 కమిషన్ల కోసమే ఈ దోపిడీ అంతా జరుగుతోంది. తనకు రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా తెలుసు అని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటారు. ఆ వ్యాపారం తెలిస్తే ప్రజల కష్టాలు తీర్చాలి కానీ, వాళ్ల రక్తం పీల్చి పిప్పి చేస్తారా? రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు చివరికి పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారు. ఇలా అమ్ముకుంటూ పోతే రేపు గుడికో, బడికో.. చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కంచే చేను మేసినట్లుగా తయారై ఆస్తులను లాక్కుని ఆగం చేస్తోంది. ఈ కాంగ్రెస్ పాలనలో లా అండ్ ఆర్డర్ లేకుండా పోయింది. ఆడపిల్లల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైంది. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను కూడా 22ఏలో పెట్టారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం భీమవరం, యాదాద్రి జిల్లా రాజంపేట మండలం చెల్లూరులో ఏకంగా సగం ఊరినే నిషేధిత జాబితాలో పెట్టారు. వ్యవసాయ భూములను 22ఏలో పెడితే రైతుబంధు రాదు, ఎరువులు దొరకవు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వరు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, చివరికి ముఖ్యమంత్రి ఇల్లు కూడా 22ఏ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో, ఎంత గుడ్డిగా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారు.. సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఏలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారు. మల్కాజిగిరిలో 22ఏ భూములపై నేను మాట్లాడినప్పుడు, అక్కడికొచ్చిన వారి పేర్లు రాసుకుని వారి భూములను జాబితా నుంచి తొలగించారు. అలాగే తెలంగాణ భవన్‌కు వచ్చిన బాధితుల వివరాలు తీసుకుని జాబితా నుంచి తీసేశారు. అంటే బీఆర్ఎస్ పోరాటం వల్లే ప్రభుత్వంలో ఈ మాత్రం కదలిక వస్తోంది. ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ప్రజల కష్టాలు ఎక్కడుంటే అక్కడ పార్టీ అండగా నిలబడుతుంది. సెప్టెంబర్ 7న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే.. దద్దరిల్లేలా సభను స్తంభింపజేసి అయినా బాధితుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కొట్లాడుతాం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాత్రికి రాత్రి చేసిన తప్పుకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి? డబ్బుపై ఉన్న దురాశే రేపు ఆయన దుఃఖానికి కారణమవుతుంది. ఈ వ్యవహారం వెనుక వందకు వంద శాతం రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉంది కాబట్టే ఆయన సైలెంట్‌గా ఉన్నారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని నాలుగు నెలల క్రితమే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రికి చెప్పారు. తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? కేవలం 50-50 కమిషన్ల కక్కుర్తే దీనికి కారణం. ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో విచారణ జరగాలి. తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. నిషేధిత జాబితాను సీక్రెట్‌గా ఎందుకు ఉంచుతున్నారు.. వెబ్‌సైట్‌లో జాబితాను ఎందుకు బ్లాక్ చేశారు? ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ప్రజల భూములతో చెలగాటమాడుతూ వారిని నిద్ర లేకుండా చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలి.

# కాంట్రాక్టర్‌గా కాదు.కూలోడిగా పనిచేసింది రైతుల కోసమే.ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తినా కూలి డబ్బులు కూడా దొబ్బుకు తిన్నా పందికొక్కులుమీరు.

కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది.

కేవలం ఊహలతో కమిషన్లు దండుకొని పోయింది దిష్టిబొమ్మ ఃఖీ నాయకులు.



వనపర్తి;గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రధాన కాలువలకు బొక్కలు పెట్టి కేవలం ప్రాజెక్టుల పేరున జీవోలు మంజూరు చేయించి కమిషన్లు దండుకు తిన్నారే తప్ప ఏ ప్రాజెక్టు నువ్వు పూర్తిస్థాయిలో నిర్మించలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే స్థాయికి ప్రాజెక్టును తీసుకువచ్చామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. తెలిపారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కర్నేతండా లిఫ్ట్ ఇరిగేషన్ పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత. రూ. 87.53 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 18 తండాల పరిధిలో మొత్తం 4,235 ఎకరాలకు సాగునీరు అందనుందని తెలిపారు. ఇందులో వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాల ఆయకట్టు ఉ ందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 87 కోట్లతో జీవో తీసుకువచ్చినా, సుమారు రూ. 47 కోట్లు ఖర్చు చేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన పనులను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా పూర్తి చేస్తూ ఇప్పటివరకు సుమారు రూ. 29 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మిగిలిన పనులు, భూసేకరణ తదితర అంశాలకు అవసరమైన నిధులు సమకూర్చి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. "తవ్విన కాలువలకు బొక్కలు పెట్టిన పందికొక్కులు మీరు"కర్నె తండా లిఫ్ట్ ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు చేస్తున్న వారిపై ఘాటుగా స్పందించారు. ప్రధాన కాలువలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేవలం కాలువలకు బొక్కలు కొట్టి,

కమిషన్ల కోసం జీవోలు తీసుకువచ్చినంత మాత్రాన దానిని అభివృద్ధిగా చెప్పుకోలేరని విమర్శించారు. ప్రజల కోసం, రైతుల కోసం కాంట్రాక్టర్‌గా కాదు.. అవసరమైతే కూలోడిగా కూడా పనిచేశాను. నా నియోజకవర్గ ప్రజలకు నీళ్లు అందించాలన్న లక్ష్యంతో పగలు రాత్రి కష్టపడి కాలువలు తవ్వాం. కానీ మా బిల్లులను దొబ్బుకు తిన్నది మీరు" అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులకు నీళ్లు అందుతున్నాయన్న విషయం ప్రజలకు స్పష్టంగా తెలిసిన తర్వాత కూడా, ముందుగానే ప్రెస్‌మీట్లు పెట్టి "మేం చెబితేనే నీళ్లు వస్తున్నాయి" అన్న భావనను ప్రజల్లో కల్పించేందుకు చేస్తున్న పనికిమాలిన వ్యవహారాలు, ప్రయత్నాలు అందరికీ అర్థమవుతున్నాయని అన్నారు. ప్రాజెక్టు ప్రారంభంతో కర్నె తండా పరిధిలోని రైతుల సాగుభూములకు నీరు అందే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూ. 2,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కర్నె తండా ప్రాజెక్టుతో 4,235 ఎకరాలకు సాగునీరు మంత్రి కోమటిరెడ్డి. కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు అదనంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టుకు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ, రోడ్ల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని మంత్రి తెలిపారు. పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# 11విమానాశ్రయాల అభివృద్ధికి పీపీపీ

న్యూఢిల్లీ, దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న సంగతి తెలిసిందే. అందుబాటు ధరల్లో ప్రయాణాలు చేసే అవకాశం కల్పించడం, పెరుగుతున్న ఆదాయం, బిజీ షెడ్యూల్స్ ఏదైనా కారణం కావొచ్చు కాలం గడుస్తున్న కొద్దీ విమానాశ్రయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల్లో మౌలిక వసతుల్ని మరింత అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతి, వారణాసి సహా మొత్తం 11 విమానాశ్రయాల్ని ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదన సిద్ధమైంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. సుమారు 50 ఏళ్ల రాయితీ కాలానికి ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ ఎయిర్‌పోర్టుల్ని అప్పగించాలని కేంద్రం యోచిస్తోంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ కోసం ప్రైవేట్ సంస్థలు దాదాపు రూ. 8622 కోట్ల మేర పెట్టుబడుల్ని పెట్టాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ విమానాశ్రయాల్ని మొత్తం 5 బండిల్స్‌గా విభజించి, ప్రతి బండిల్‌ను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. దీంట్లో భువనేశ్వర్- హుబ్బళ్లి బండిల్‌కు అన్నింటికంటే ఎక్కువగా రూ. 2725 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. వారణాసి- గయా- కుషీనగర్ బండిల్‌కు రూ. 2467 కోట్లు, రాయ్‌పూర్- ఔరంగాబాద్‌కు రూ. 1496 కోట్ల పెట్టుబడి పడుతుందని తెలుస్తోంది. ఇక తిరుపతి- తిరుచిరాపల్లి ఒక బండిల్‌లో ఉండగా వీటి విస్తరణకు రూ. 1411 కోట్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. చివరగా అమృత్‌సర్- కాంగ్రా బండిల్‌కు రూ. 523 కోట్ల పెట్టుబడి అవసరమవుతుంది. ఈ విధానంలో పెద్ద విమానాశ్రయాల్ని చిన్న ఎయిర్‌పోర్ట్స్‌తో




కలిపి ఒక బండిల్‌గా రూపొందిస్తున్నారు. విమానాశ్రయాల నిర్వహణ మొత్తం కొద్ది సంస్థల చేతుల్లోనే ఉండకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఒకే బిడ్డర్‌కు ఎన్ని విమానాశ్రయ బండిల్స్ ఇవ్వాలనే అంశంలో పరిమితి విధించాలని నిర్ణయించింది. ఇక్కడ ఒకే సంస్థకు ఎక్కువ ప్రాజెక్టులు దక్కితే భారీగా అప్పులు చేయడం వల్ల ఎదురయ్యే ఆర్థిక సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. అయితే ఒకే సంస్థకు ఎన్ని బండిల్స్ ఇవ్వాలనే విధానంపై ఇంకా తుది నిర్ణయం మాత్రం తీసుకోలేదు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన తర్వాత ఇప్పటికే ఆమోదం పొందిన మూలధన వ్యయంతో పాటు విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన అదనపు పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. గతంలో 2019లో కూడా విమానాశ్రయాల ప్రైవేటీకరణకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అప్పుడు 6 విమానాశ్రయాల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు బిడ్డింగ్ నిర్వహించగా, అదానీ గ్రూప్ అన్ని విమానాశ్రయాల్ని దక్కించుకుంది. ఇదే సమయంలో ఇప్పుడు దేశీయ విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్, ఢిల్లీ విమానాశ్రయాల విస్తరణకు కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయి.

# పంచదార ధరల కట్టడికి దిగుమతి నిబంధనల సడలింపు



న్యూఢిల్లీ, పండుగ సీజన్ సమీపిస్తున్న తరుణంలో దేశీయ మార్కెట్‌లో పెరుగుతున్న పంచదార ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముడి పంచదార దిగుమతి నిబంధనలను సడలిస్తూ దిగుమతిదారులకు ఊరటనిచ్చే వెసులుబాటు కల్పించింది. దీని ప్రకారం, దిగుమతి చేసుకున్న ముడి పంచదారను శు ద్ధి చేసి, స్థానిక మార్కెట్లో విక్రయించే ప్రక్రియకు ఇకపై రెండు నెలల గడువు లభించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఈ మేరకు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆగస్టు 20న వెలువడిన ఆదేశాల ప్రకారం, టారిఫ్ రేట్ కోటా (టీఆర్‌క్యూ) కింద 10 లక్షల టన్నుల ముడి పంచదారను 2026 అక్టోబర్ 31లోపు దిగుమతి చేసుకుని, అదే గడువులోగా శుద్ధి చేసి విక్రయించాల్సి ఉంది. అయితే, తాజా సవరణ ద్వారా ఈ నిబంధనను మారుస్తూ, దిగుమతి పత్రాలను (బిల్ ఆఫ్ ఎంట్రీ) సమర్పించిన తేదీ నుంచి రెండు నెలల సమయాన్ని కేటాయించారు.దేశీయంగా పంచదార ధరలు గణనీయంగా పెరగడమే ఈ నిర్ణయానికి ప్రధాన ప్రాతిపదిక. జూలై 20వ తేదీన కిలో పంచదార ధర రూ. 48.18 ఉండగా, ఆగస్టు 24 నాటికి అది ఏకంగా రూ. 63.05కి చేరింది. చక్కెర ఉ త్పత్తి తగ్గడం, ప్రతికూల వాతావరణం వల్ల పంట నష్టం వాటిల్లడం, అక్రమ నిల్వలు పెరగడం వంటి అంశాలే ఈ ధరల పెరుగుదలకు కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ప్రస్తుతం దేశంలో కేవలం 35 నుంచి 39 లక్షల టన్నుల నిల్వలు మాత్రమే ఉండగా, నిబంధనల ప్రకారం 60 లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండాల్సి ఉంది.ధరల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం ఇతర కీలక చర్యలను సైతం చేపట్టింది. సెప్టెంబర్ 1 నుంచి బల్క్ వినియోగదారులకు పంచదార నిల్వ పరిమితిని 15 రోజులకు కుదించింది. అలాగే, ఆగస్టు 17 నుంచి 19 మధ్య జరిగిన విక్రయాల పూర్తి వివరాలను వెల్లడించాలని చక్కెర మిల్లులను ఆదేశించింది. ఈ చర్యల ద్వారా మార్కెట్‌లో సరఫరాను పెంచి, పండుగ సీజన్‌లో వినియోగదారులపై ధరల భారాన్ని తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తోంది.సుంకం లేని దిగుమతులకు కేంద్రం అనుమతిపంచదార ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితాలనిస్తున్నాయి. 10 లక్షల టన్నుల ముడి పంచదారను సుంకం లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతించడం, అక్రమ నిల్వలపై ఉ క్కుపాదం మోపడంతో గత కొన్ని రోజుల్లో హోల్‌సేల్ ధరలు సుమారు 15 శాతం మేర తగ్గాయి. అయితే, ఈ ప్రయోజనం ఇంకా వినియోగదారులకు చేరలేదు. రిటైల్ మార్కెట్‌లో కిలో పంచదార ధర ఇంకా రూ. 75 వద్దే కొనసాగుతోంది.గత మూడు రోజుల్లో ఫ్యాక్టరీ గేట్, హోల్‌సేల్ ధరలు క్వింటాల్‌పై దాదాపు రూ. 800 వరకు తగ్గాయి. దీంతో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో పంచదార ధర సుమారు రూ. 62కి చేరింది. రాబోయే రోజుల్లో ఇది మరో రూ. 3 వరకు తగ్గే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కొండా పై వేటు సాధ్యమేనా



హైదరాబాద్, తెలంగాణ కాంగ్రెస్ రాజకీయంలో దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబం వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గం మధ్య సాగుతున్న అంతర్గత సమరం ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేయడం, రాబోయే ఎన్నికల్లో పరకాల సీటుపై సీఎం చేసిన వ్యాఖ్యలను సవాలు చేస్తూ విమర్శలు గుప్పించడంతో మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ పరిణామంతో కాంగ్రెస్ అధిష్టానం ఇక ఎంతమాత్రం సహించే ప్రసక్తే లేదనే స్పష్టమైన సంకేతాలను పంపింది. ఆమె తనకేం సంబంధం లేదని సమాచారం పంపినా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కొండా కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన మాజీ ఓఎస్డీ ఎన్. సుమంత్ చుట్టూ చట్టపరమైన ఉచ్చు వేగంగా బిగుస్తుండటం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. గతంలో డెక్కన్ సిమెంట్స్ ప్రతినిధులను బెదిరించిన వ్యవహారంలో ఓఎస్డీ పదవి నుంచి తొలగించబడిన సుమంత్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఃఔ సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. సుస్మితా పటేల్ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే పాత ఘటనపై పోలీసులు ఇంత వేగంగా స్పందించి కేసు నమోదు చేయడం వెనుక, కొండా నెట్‌వర్క్‌ను చట్టపరంగా ఇరకాటంలో పడేసే పక్కా వ్యూహం ఉందనే ప్రచారం బలపడుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ , ఇతర జిల్లాలకు చెందిన సుమారు 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని బహిరంగంగా డిమాండ్ చేయడం కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలకు అద్దం పడుతోంది. డిసిప్లినరీ కమిటీ ద్వారా నోటీసు ఇచ్చి వివరణ కోరడం, అదే సమయంలో పోలీసు యంత్రాంగం ద్వారా అవినీతి, అక్రమ సెటిల్‌మెంట్ల ఆరోపణలపై లీగల్ విచారణ వేగవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ అగ్రనాయకత్వం డబుల్ స్ట్రోక్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వరుస పరిణామాలు కేవలం వ్యక్తగత విభేదాలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఆధిపత్య పోరును ప్రతిబింబిస్తున్నాయి. గతంలో సినీ ప్రముఖుల విడాకులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఇతర మంత్రి సహచరులతో ఏర్పడిన వైరుధ్యాలు, ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రిపైనే కూతురితో ఘాటు వ్యాఖ్యలు చేయించడం వంటి వరుస తప్పులు కొండా సురేఖ పొలిటికల్ గ్రాఫ్‌ను దెబ్బతీశాయి. దీంతో ఆమె బిసి వర్గానికి చెందిన నాయకురాలనే వెసులుబాటును కూడా అధిష్టానం ఈసారి పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వరంగల్ రాజకీయాల్లో కొండా దంపతులకు

స్వయంకృత ప్రతిపత్తి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి అధిష్టానం పూర్తి అండదండలు ఉండటంతో ఈసారి కొండా కుటుంబానికి తప్పించుకునే మార్గాలు మూసుకుపోతున్నాయి. పొలిటికల్‌గా షోకాజ్ నోటీసులు, లీగల్‌గా ఓఎస్డీ సుమంత్‌పై కేసులు, పార్టీపరంగా ఎమ్మెల్యేల వ్యతిరేకత?ఈ మూడు వైపుల నుంచి వస్తున్న ఒత్తిడితో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసే దాకా లేదా రాజీనామా చేయించే దాకా ఈ 'ఆట' ఆగదనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి

బీసీ కార్డు కాపాడుతుందా.తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబ వ్యవహార శైలిపై మొదలైన వివాదం ఇప్పుడు అత్యంత సున్నితమైన సామాజిక, బీసీ సమీకరణాల మలుపు తీసుకుంది. తన కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ కేటాయింపులపై చేసిన ఆరోపణల తర్వాత, తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సురేఖ.. తనకు ఉన్న ఏకైక , బలమైన బీసీ కార్డ్ ను బయటకు తీశారు. క్యాబినెట్‌లోని సీనియర్ బీసీ మహిళా మంత్రిగా ఉన్న తనపై 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి దాడి చేయించడాన్ని బీసీల వేధింపుగా చిత్రీకరించే ప్రయత్నం సురేఖ చేస్తున్నారు. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సురేఖ అంటున్నారు. అంతటితో ఆగకుండా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ జెండా మోసిన తమ కుటుంబాన్ని, ఓట్ల శాతం ఎక్కువగా ఉన్న బీసీ వర్గాన్ని తగ్గించేందుకే ఈ కుట్ర జరుగుతోందనే సంకేతాలను కేడర్‌లోకి పంపేలా ఈ వ్యూహం ఉంది.పిల్లలు చేసిన వ్యాఖ్యలకు తల్లిగా నన్ను టార్గెట్ చేయడం బీసీ నాయకత్వాన్ని అణచివేసే కుట్రలో భాగమే అన్న సంకేతాలు ఇవ్వడమే కొండా దంపతుల వ్యూహంగా కనిపిస్తోంది. ఈ బీసీ సెంటిమెంట్ అస్త్రం కొండా సురేఖను పదవి నుంచి కాపాడగలదా అంటే.. ప్రస్తుతానికి అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈసారి కొండా సురేఖను కాపాడే పరిస్థితి లేదు, సీఎంపై వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయి అని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడే ఈ రకమైన తీవ్రమైన వ్యాఖ్య చేయడం ద్వారా, అధిష్టానం ఇప్పటికే కొండా సురేఖ విషయంలో ఒక కఠినమైన నిర్ణయానికి వచ్చిందని స్పష్టమవుతోంది.మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదాన్ని కేవలం వ్యక్తిగత విమర్శగా చూడకుండా పార్టీ క్రమశిక్షణ సమస్యగా మార్చడంలో విజయవంతమయ్యారు. ప్రెస్మీట్‌లో ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు . పార్టీ నిర్ణయమే ఫైనల్ అన్నారు. రేవంత్ సోదరుడి భూములపై సుస్మిత నేరుగా దాడి చేయడం వల్ల, సురేఖకు కేబినెట్‌లో కొనసాగే అర్హత లేదని రేవంత్ అనుకూల ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రెస్మీట్ పెట్టారు. పైగా, కాంగ్రెస్ హైకమాండ్ , ఏఐసీసీ కూడా ప్రభుత్వం సుస్థిరంగా సాగాలంటే సీఎం ప్రాధాన్యతకే మొగ్గు చూపుతాయని చెప్పాల్సిన పని లేదు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమీకరణాలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీల ప్రాతినిధ్యం, సమాన అవకాశాలను కాపాడటానికి మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికే పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. అందువల్ల సురేఖను కేబినెట్ నుంచి తప్పించినా, అది కాంగ్రెస్ మొత్తం బీసీలకు వ్యతిరేకం అనే ముద్ర పడకుండా అధిష్టానం కవర్ చేసుకోగలదు. కొండా సురేఖ బీసీ కార్డును ఎంత గట్టిగా పట్టుకున్నప్పటికీ, పార్టీ డిసిప్లినరీ కమిటీ తుది నివేదిక వచ్చాక ఏఐసిసి ఇచ్చే ఆదేశాలే ఆమె రాజకీయాన్ని తేలుస్తాయి. కొండా సురేఖకు మిగిలిన ఏకైక మార్గం.. తన కుమార్తె వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తూ, పీసీసీ, సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడం లేదా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండటం. లేనిపక్షంలో, బీసీ సెంటిమెంట్ ఎంత పండించినప్పటికీ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకత్వం ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించి, పార్టీపరంగా సైడ్ చేయడమే తదుపరి పరిణామంగా మారబోతోంది.

# మాట్లాడితే వివాదం.. మౌనం పాటిస్తే వ్యూహం

వరంగల్, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ, సొంత శాఖలోనూ తీవ్రమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న మంత్రి కొండా సురేఖ ప్రస్తుతం పూర్తిస్థాయి మౌనం పాటిస్తున్నారు. బెంగళూరు వెళ్లి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తన వైఖరిని, ఎదురవుతున్న పరిణామాలను పూసగుచ్చినట్లు వివరించి వచ్చిన తర్వాత ఆమె వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపించింది. ఇకపై మీడియాతో మాట్లాడేది లేదని తెగేసి చెప్పడం, క్రమశిక్షణా కమిటీ అధిష్టానానికి నివేదిక సమర్పించిన తర్వాత కూడా ఎటువంటి బహిరంగ వ్యాఖ్యలు చేయకపోవడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే దాగి ఉందనే చర్చ గాంధీ భవన్ వర్గాల్లో నడుస్తోంది.తన శాఖలోని అధికారులను తనకు తెలీకుండానే మాతృశాఖలకు పంపడం, ఓఎస్డీ సెటిల్మెంట్ల వ్యవహారంలో చట్టపరమైన విచారణలు వేగవంతం కావడం వంటి అంశాలపై సురేఖ తన అసంతృప్తిని ఇప్పటికే హైకమాండ్ ముందు ఉంచారు. అధిష్టానానికి పరిస్థితిని వివరించిన తర్వాత, తన బాధ్యత ముగిసిందన్నట్లుగా ఓ రోజు సెక్రటేరియట్‌లో విధులు నిర్వహించిన ఆమె.. ఇప్పుడు వెయిట్ అండ్ సీ ధోరణిని అవలంబిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది? తనను కేబినెట్ నుంచి తప్పిస్తుందా లేక నష్ట నివారణ చర్యలు చేపడుతుందా అనే అంశం ఆధారంగానే సురేఖ దంపతులు తమ తదుపరి అడుగులు వేయనున్నారు. కొండా సురేఖ ప్రస్తుత సైలెన్స్ కేవలం నిశ్శబ్దం కాదు, అధిష్టానం నిర్ణయం ఆధారంగా రాజకీయ దారి మార్చుకోవడానికి వేస్తున్న ముందస్తు ప్రణాళికగా అనుకోవచ్చు. ఒకవేళ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలకే మొగ్గు చూపి, ఆమెతో బలవంతంగా మంత్రి పదవికి రాజీనామా చేయిస్తే పరిస్థితి ఏంటి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గత చరిత్రను పరిశీలిస్తే కొండా సురేఖ దంపతులు ఏ పార్టీలో ఉన్నా తమ స్వయంప్రతిపత్తిని, ఆత్మగౌరవాన్ని వదులుకునేందుకు సిద్ధపడలేదు. కేవలం మంత్రి పదవి ఊడిపోవడమే కాకుండా పార్టీలో ప్రాధాన్యత తగ్గితే.. ఆమె కేవలం కాంగ్రెస్‌లోనే ఉండిపోతారా లేక ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి తమ సొంత నియోజకవర్గం వరంగల్ తూర్పులో సవాలు విసురుతారా అనేది కీలక ప్రశ్న.మంత్రి పదవిని కోల్పోతే ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేసి బై-ఎలక్షన్ కు వెళ్లే సాహసం కొండా మురళి, సురేఖ దంపతులు చేయవచ్చునే టాక్ వరంగల్ రాజకీయాల్లో గట్టిగా వినిపిస్తోంది. తమకున్న బలమైన బిసి కేడర్, వ్యక్తిగత ఇమేజ్‌ను నమ్ముకుని ఉపఎన్నికకు వెళ్లడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి , కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి రాజకీయ సవాలు విసిరే అవకాశం ఉంది. ఒకవేళ కాంగ్రెస్ తమపై కఠిన చర్యలు తీసుకుంటే, బిసి సెంటిమెంట్‌ను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ ఉపఎన్నిక మార్గాన్ని ఎంచుకోవచ్చు. తెలంగాణలో బలపడేందుకు చూస్తున్న భారతీయ జనతా పార్టీ.. ఉత్తర తెలంగాణలో, ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో సామాజిక సమీకరణాల దృష్ట్యా బలమైన బిసి నాయకత్వం కోసం వెతుకుతోంది. కొండా సురేఖ దంపతులకు బీజేపీ నుంచి ఆఫర్లు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఒకవేళ కాంగ్రెస్ నుంచి వైదొలిగితే బిజెపి తీర్థం పుచ్చుకుని, ఆ పార్టీ అభ్యర్థిగా సార్వత్రిక లేదా ఉపఎన్నికల బరిలోకి దిగడం సురేఖ దంపతులకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుంది.



# పతకాలు సాధించినప్పుడు ఏమైపోయారు?

## క్రీడామంత్రిత్వ శాఖ బెదిరింపులు నిజం" ప్రతిభా తకడపల్లి హాట్‌కామెంట్స్..

హైదరాబాద్, ప్రతిభా తకడపల్లి, పతకాలు సాధించినప్పుడు రాని ఫేమ్ ఒక్క వీడియో క్లిప్‌తో వచ్చేసింది. ఇప్పుడు ఆమె ఆవేదన కూడా అదే. తాను ఇండియా ప్రతినిధిగా అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటినప్పుడు తనను ఎవరూ పట్టించుకోలేదని ఇప్పుడు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం తన క్లిప్పింగ్స్‌ను వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. అయితే సపోర్ట్ చేస్తున్నందుకు ధన్యవాదాలు చెబుతూనే గతంలో పట్టించుకోని వారిని మరోసారి ప్రశ్నించారు. తనను వేధించిన వారిపై విమర్శలు చేశారు. ఎవరు వేధించిన తాను ఇలానే తిరగబడతానని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ కీర్తి పతాకాన్ని ఎగురవేసి దేశం తరఫున అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొని పతకాలు సాధించిన తకడపల్లి ప్రతిభ మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు, క్రీడా శాఖలో పురుషాహంకార ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేకంగా విడుదల చేసిన వీడియోలో అనేక విషయాలను ఆమెన ప్రస్తావించారు. ప్రతిభ తన క్రీడా ప్రస్థానంలో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన క్షణాలను పంచుకుంటూ 2022 డిసెంబర్‌లో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ప్రస్తావించారు. ఆ సమయంలో ఆమె టర్కీ, ఇంగ్లండ్‌లో జరిగిన అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత్ తరఫున పతకాలు సాధించారు. ఈ ప్రతిష్టాత్మక విజయాల గురించి ఆమె స్వయంగా క్రీడా మంత్రిత్వశాఖకు, క్రీడా మంత్రి కార్యాలయానికి సమాచారం అందించినప్పుడు లభించాల్సిన ప్రోత్సాహానికి బదులు తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. విజయాలు సాధించిన క్రీడాకారిణిని అభినందించాల్సింది పోయి, ఉల్టా క్రీడా మంత్రి కార్యాలయం నుంచి తనకు బెదిరింపులు వచ్చాయని, వారు తనను తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేశారని ప్రతిభ వివరించారు. "నన్ను భయపెట్టేందుకు బెదిరించేందుకు



ప్రయత్నించారు. ఆ సమయంలో నాకు ఎలాంటి గొంతుక కానీ, అండగా నిలిచే సపోర్ట్ సిస్టమ్‌కానీ లేదు. " అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికే అంతర్జాతీయ అథ్లెట్‌గా ఉన్నప్పికీ, ఒంటరిగా నిలబడి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తన కెరీర్ నాశనమవుతుందనే భయంతో సాధించాల్సిన లక్ష్యాలు ఇంకా చాలా ఉన్నాయనే ఉద్దేశంతో ఆ సమయంలో తాను మౌనంగా ఉండిపోవాల్సి వచ్చిందని వెల్లడించారు. హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ వివాదంతో మరిన్ని బెదిరింపు 2023 హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన వివాదంలో మైనర్‌లకు బెదిరింపులు రావడంతో వారు నోరు విప్పలేదని ప్రతిభ అన్నారు. తాను మాత్రం క్రీడారంగంలోని లోపాలు, అథ్లెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై

మీడియాతో మాట్లాడినట్టు వివరించారు. దీంతో తనకి కూడా థమ్కీ ఇచ్చారని పేర్కొన్నారు. తనలాగే మైనర్‌లను కూడా బెదిరించి ఉంటారనే ఆరోపించారు. క్రీడాశాఖలో పెత్తనం చెలాయిస్తున్న కొందరి వ్యవహారశైలి అత్యంత హేయంగా ఉంటుందని, ముఖ్యంగా పురుషాహంకార ధోరణులు క్రీడారంగంలో చాలా ఎక్కువగా ఉంటాయని ఆమె దేశపు జెండాను భుజాన వేసుకునేందుకు, దేశ కీర్తిని రిప్రజెంట్ చేయడానికే బరిలో దిగుతుంటారని పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని క్రీడా మంత్రిత్వశాఖ, దేశ ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరీ ప్రతిభా తకడపల్లి తెలంగాణలోని కామారెడ్డి జిల్లా పిట్లం అనే ఒక చిన్నపల్లెటూరి నుంచి అసాధారణ ప్రతిభతో దూసుకొచ్చిన ప్రతిభ తకడపల్లి. ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ వేదికలపై భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసి సంచలనం సృష్టించింది. స్థానిక గ్రామీణ వాతావరణంలో ఆడపిల్లలు క్రీడల్లోకి రావడం అసాధ్యమనే అపోహలను పటాపంచలు చేస్తూ, ఎంబీఏ పూర్తి చేసి బిజినెస్ ఎనలిస్ట్‌గా నెలకు వేలల్లో జీతం వచ్చే కార్పొరేట్ కొలువులను వదిలిపెట్టి బాక్సింగ్ గ్లోవ్స్ ధరించింది. పట్టుదలతో పోరాడి 18 అంతర్జాతీయ స్వర్ణ పతకాలో కలిసి 24 అంతర్జాతీయ క్రీడా పతకాలను భారత్ ఖాతాలో వేసింది. చిన్ననాటి నుంచి మేరీకోమ్, మైక్‌టైసన్ పంచ్ పవర్ స్ఫూర్తితో క్రీడా రంగంలోకి ప్రతిభ అడుగు పెట్టింది. ఒక మార్షల్ ఆర్ట్స్‌కే పరిమితం కాకుండా ప్రపంచంతో కఠినమైన 8 విభిన్న కాంబ్యాట్ స్పోర్ట్స్ విభాగాల్లో నైపుణ్యం సాధించింది. ఈ క్రమంలోనే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గ్రాండ్ మాస్టర్ బిరుదును అందుకున్న ఏకైక భారతీయ మహిళా క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. క్రీడా రంగంలో ఒకే ఒక్క విభాగంలో జాతీయ స్థాయి పతకం సాధించడమే అత్యంత కఠినమైన సవాలు. అలాంటిది ప్రతిభ ఏకంగా 8 విభిన్న మార్షల్ ఆర్ట్స్ విభాగాల్లో తిరుగులేని నైపుణ్యం సంపాదించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. బాక్సింగ్, కిక్ బాక్సింగ్, చెస్ బాక్సింగ్‌లో రాణించింది. చెస్ బాక్సింగ్‌లో ఏకంగా ఐదు సార్లు వరల్డ్ ఛాంపియన్‌గా ఉంది. తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. కేజ్ ఫైటింగ్ పద్ధతులు, థాయ్‌లాండ్ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్ కలయిక అయిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటుకున్నారు. రెస్లింగ్ పద్ధతుల ద్వారా ప్రత్యర్థిని నేలై లాక్ చేసే విద్యలతోపాటు చైనీస్ మార్షల్ ఆర్ట్స్‌లోనూ పట్టు సాధించింది. ప్రతిభ 24 అంతర్జాతీయ పతకాలు సాధించింది. ఇందులో నాలుగు బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, ఒక కాంస్య పతకం ఉంది. జాతీయ స్థాయిలో 14 స్వర్ణ పతకాలు సాధించింది. ప్రతిభ పేరెంట్స్ ఇద్దరూ టీచర్స్. తండ్రి నర్సింగ్‌రావు బాన్సువాడలోని ప్రైవేట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా చేస్తున్నారు. తల్లి శ్యామల హిందీ ఉపాధ్యాయురాలు. ప్రతిభకు ఆమె చెస్ నేర్పించారు. సోదరుడు విజయ్ రాఘవేంద్రరావు కూడా బాక్సింగ్‌లో పతకాలు సాధించాడు. ప్రతిభ కేవలం క్రీడల్లో పతకాలు సాధించడమే కాకుండా, తెలంగాణ వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికా విశ్వవిద్యాలయంలో, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఐఐటీ మద్రాస్‌లో వేల మంది బాలికలకు ఉచితంగా సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇచ్చింది. ఇప్పుడు తన ప్రతిభను అవహేళన చేశారంటూ క్రీడా శాఖపై సంచలన వ్యాఖ్యలతో వైరల్ అవుతోంది. అయితే పతకాలు సాధించినప్పుడు రాణి గుర్తింపు ఇప్పుడు రావడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తోంది. తనకు అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరిస్తానని, పార్టీలతో సంబంధం లేదని ప్రకటించింది. ప్రతిభను ప్రోత్సహించకుండా వేధించడమే ధ్యేయంగా ఉన్న వ్యవస్థను ప్రశ్నించినందుకు బెదిరింపులకు దిగారని కూడా ఆమె చెప్పుకొచ్చారు. క్రీడామంత్రి ఆఫీస్‌లో పని చేసే వ్యక్తులకు ఫార్చ్యునర్‌లతో వెంబడించి బెదిరించే శక్తి ఉందని అనుకుంటున్నానని చెప్పారు.

# బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం..

## కాంగ్రెస్ వెయ్యిరోజుల వైఫల్యాలపై పోరుబాటకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్ : అవినీతిని ఎండగట్టాలి పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపువారం రోజుల ప్రత్యేక నిరసన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్,ఒకటవ తేదీన తెలంగాణ భవన్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్‌తో ప్రజల్లోకి బీఆర్ఎస్. రెండవ తేదీ నుంచి వరుసగా కార్యక్రమాలు.. సెప్టెంబర్ 2ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు420 హామీల మోసాన్ని గుర్తుచేస్తూ భారీ ఫ్లెక్సీల ప్రదర్శనప్రజలకు బాకీ ఉన్న హామీలతో ఇంటింటికీ బాకీ కార్డుల పంపిణీ:సెప్టెంబర్ 3వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులుసాగునీరు, విద్యుత్, యూరియా, బీమా సమస్యలపై రైతులతో సమావేశాలుహైదరాబాద్‌లో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యపై నిరసనలు, సెప్టెంబర్ 4మహిళలు, వికలాంగులతో ప్రత్యేక సదస్సులుమహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై నిరసన కార్యక్రమాలురూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అంశాలపై నిలదీతహామీలు అమలు చేయని ప్రభుత్వానికి నిరసనగా వంటావార్పుసెప్టెంబర్ 5విద్యార్థులు, యువతతో నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు.. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌పై పోరాటంఅదిలాబాద్, సింగరేణి ప్రాంతాల్లో ప్రత్యేక నిరసన సదస్సులుసెప్టెంబర్ 6హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీతాగునీరు, వీధిదీపాలు, ట్రాఫిక్, శాంతిభద్రతలపై ప్రభుత్వాన్ని నిలదీతగ్రామాల్లో పారిశుద్ధ్యం, పల్లెల సమస్యలపై నిరసన కార్యక్రమాలుసెప్టెంబర్ 7ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు420 హామీల మోసంపై జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి ఫిర్యాదులుసెప్టెంబర్ 8వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లుఅంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుసెప్టెంబర్ 10 ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ సంఘీభావం. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి చేపట్టనున్న వారం రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి వరుసగా ఏడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని ఆయన సూచించారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వారం రోజులపాటు చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారికి సమగ్రంగా దిశానిర్దేశం చేశారు.



# తుక్కుగూడ నర్సు హత్య కేసు: చీకటి రాత్రి.. నిశ్శబ్ద నేరం!



హైదరాబాద్ :తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఘటన:రంగారెడ్డి జిల్లా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడలో చోటుచేసుకున్న 21 ఏళ్ల నర్సు శిరీష హత్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. వైద్యసేవలు అందిస్తూ ఆస్పత్రి క్వార్టర్స్‌లోనే నివాసముంటున్న యువతిపై చోటుచేసుకున్న ఈ కిరాతక దాడి మహిళల భద్రతపై మరోసారి పలు ప్రశ్నలను లేవనెత్తింది.

**ఏం జరిగింది? -- ఆ రాత్రి జరిగిన దారుణంబాధితురాలి నేపథ్యం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 21 ఏళ్ల శిరీష, గత 7-8 నెలలుగా తుక్కుగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తోంది. ఆస్పత్రి సమీపంలోని సిబ్బంది క్వార్టర్స్‌లో తోటి ఉద్యోగులతో కలిసి నివాసముంటోంది. ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని: రాఖీ పండుగ సెలవుల సందర్భంగా శిరీష తోటి గది మిత్రులు (రూమ్‌మేట్స్) తమ సొంత ఊళ్లకు వెళ్లారు. దీంతో శుక్రవారం రాత్రి శిరీష గదిలో ఒంటరిగా నిద్రించింది. పాశవిక దాడి: ఆస్పత్రి సమీపంలోని మెకానిక్ షాప్‌లో పనిచేస్తున్న బిహార్‌లోని బెగుసరాయ్ జిల్లాకు చెందిన ఎండీ సనావుల్లా (34) అనే వ్యక్తి, శిరీష ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి అర్ధరాత్రి గదిలోకి ప్రవేశించాడు. నిందితుడు ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించగా, శిరీష తీవ్రంగా ప్రతిఘటించింది. నిందితుడి వేలిని కొరకడంతో పాటు అతని ఛాతీ, గొంతు భాగాలపై గోళ్లతో గాయపరిచింది. ఆమె తీవ్రంగా తిరగబడటంతో ఆగ్రహానికి గురైన సనావుల్లా ఆమెపై దాడి చేసి, గొంతు నులిమి కిరాతకంగా హతమార్చాడు. అనంతరం లైంగిక దాడికి పాల్పడ్డాడు. వెలుగులోకి వచ్చిన వైనంమరుసటి రోజు (ఆగస్టు 29న) మధ్యాహ్నం వరకు శిరీష తన గది నుంచి బయటకు రాకపోవడంతో తోటి ఆస్పత్రి సిబ్బందికి అనుమానం వచ్చింది. కిటికీ గుండా పరిశీలించగా, రక్తపు గాయాలతో అచేతనంగా పడి ఉన్న శిరీష కనిపించింది. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. 30 గంటల్లోనే కేసు ఛేదన -- పోలీసుల వేగవంతమైన చర్యలుసాంకేతిక దర్యాప్తు: శంషాబాద్ డీసీపీ, ఏసీపీల పర్యవేక్షణలో పహాడీషరీఫ్ పోలీసులు, శంషాబాద్ టాస్క్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి. సాక్ష్యాధారాలు: సీసీటీవీ దృశ్యాలు, వేలిముద్రలు, సాంకేతిక ఆధారాల సాయంతో పాటు నిందితుడి శరీరంపై ఉన్న గాయాలను (బాధితురాలు ప్రతిఘటించగా ఏర్పడిన గాయాలు) ప్రాథమిక ఆధారంగా గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. చట్టపరమైన చర్యలు: బీఎన్ఎస్ చట్టం కింద హత్య, అత్యాచారం సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.బాధితురాలి స్వగ్రామం / జిల్లాలో నిరసనలు: కొత్తగూడెంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# కవిత హరీష్ ను ఎందుకు టార్గెట్ అయ్యారు..

హైదరాబాద్ ,బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన అనే సరికొత్త వేదికను ఏర్పాటు చేసినప్పటి నుంచి కల్వకుంట్ల కవిత తన ప్రధాన రాజకీయ అస్త్రాన్ని హరీష్ రావు వైపే గురిపెట్టారు. సాధారణంగా ప్రతిపక్షాలు , పొలిటికల్ శత్రువులపై చేసే విమర్శలకు భిన్నంగా.. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడానికి హరీష్ రావే కారణమని, ఆయన క్షుద్రపూజలు చేయిస్తున్నారంటూ ఆమె చేసిన సంచలన ఆరోపణలు రాజకీయ సరిహద్దులను దాటేశాయి. చాలా కాలం కలసి పని చేసిన, పైగా సమీప బంధువు అయిన మాజీ మంత్రిపై కవిత ఇంతటి తీవ్రమైన పొలిటికల్ ఎటాక్‌కు దిగడం వెనుక ఒక సుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందని భావిస్తున్నారు. కవిత ప్రధాన లక్ష్యం?బీఆర్ఎస్ గులాబీ శ్రేణుల్లోను, కేసీఆర్ కుటుంబంలోనూ హరీష్ రావుపై కోలుకోలేని స్థాయిలో అపనమ్మకాన్ని పెంచడమే. కవిత అరెస్టు కావడం, ఆ తర్వాత పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడం, చివరికి కేసీఆర్ ఆమెను పక్కన పెట్టేలా జరిగిన పరిణామాల వెనుక హరీష్ రావే సూత్రధారి అనే బలమైన నమ్మకం ఆమెలో ఉంది. అందుకే హరీష్‌ను పార్టీలో ఒంటరిని చేసి, ఆయన బిఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేలా వాతావరణం సృష్టించాలని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కవిత వ్యూహం కేవలం వ్యక్తిగత కోపం కాదు. బీఆర్ఎస్ క్యాడర్ , కేసీఆర్ ఆత్మీయుల దృష్టిలో హరీష్‌ను విశ్వాసఘాతకుడిగా ముద్ర వేయడం ద్వారా, పార్టీపై హరీష్ పట్టును సడలించాలనేది ఆమె వేసిన పక్కా ప్లాన్ అనుకోవచ్చు. టీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత క్షేత్రస్థాయిలో, క్యాడర్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన నేత హరీష్ రావు. ఒకవేళ హరీష్ పార్టీ నుంచి నిష్క్రమిస్తే.. పార్టీపై, గులాబీ కేడర్‌పై కేసీఆర్ కుటుంబం ఆధిపత్యం తిరుగులేనిదిగా మారుతుంది. అయితే ఇప్పుడు




నాయకత్వ లక్షణాల్లేవని కవిత అంటున్నారు. హరీష్ రావు గనక బీఆర్ఎస్ నుంచి బయటకు వస్తే, గులాబీ పార్టీ బలహీనపడుతుంది. అప్పుడు బీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలకు, కేడర్‌కు కవిత పార్టీ ఒక ప్రధాన ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కు ఇప్పటికీ అత్యంత ఆప్తుడిగా, నమ్మకస్తుడిగా హరీష్ ఉండటాన్ని కవిత తట్టుకోలేకపోతున్నారు. హరీష్‌ను పార్టీకి దూరం చేయగలిగితే, మళ్లీ కేసీఆర్ మనసు గెలుచుకుని, అవసరమైతే భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను తన వేదికతో విలీనం చేసి రీ-ఎంట్రీ ఇవ్వవచ్చనే ఆలోచన కూడా ఆమెలో ఉండి ఉండవచ్చునని భావిస్తున్నారు. అయితే కవిత వేస్తున్న ఈ పావులు ఎంతవరకు పారుతాయనేది సందేహాస్పదమే. హరీష్ రావు దశాబ్దాలుగా గ్రౌండ్ లెవెల్ రాజకీయాలు చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించిన నాయకుడు. కవిత చేసే క్షుద్రపూజల ఆరోపణలను సామాన్య ప్రజలు లేదా తీవ్రస్థాయి గులాబీ కేడర్ ఎంతవరకు నమ్ముతారనేది ప్రశ్నార్థకం. పైగా కేటీఆర్ కూడా ప్రస్తుతానికి హరీష్‌తో కలిసే ప్రతిపక్ష పోరాటం చేస్తున్నారు.

# కారు గేరు మార్పు...

హైదరాబాద్, తెలంగాణలో బీఆర్ఎస్ స్పీడ్ పెంచింది. ఎన్నికల సమయంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తుంది. ప్రధాన ప్రతిపక్షమైన భారత్ రాష్ట్ర సమితి అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తన రాజకీయ పోరాట వేగాన్ని గణనీయంగా పెంచింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా కాంగ్రెస్ తన ఎన్నికల హామీలను నెరవేర్చలేదనే ప్రధాన అజెండాతో బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు తెలియజేసింది. ఏదో ఒక ఆందోళన చేస్తూ ప్రతి రోజూ ప్రభుత్వం పంటి కింద రాయిలా తయారయింది. జనం వాయిస్ ను రైజ్ అయ్యేలా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను నిర్వహిస్తుంది. ఒకటి కాదు.. రెండు కాదు.. ప్రతి రోజూ ఏదో ఒక అంశంపై బీఆర్ఎస్ ఆందోళనకు దిగుతుంది. వరసగా బీఆర్ఎస్ చేస్తున్న ఆందోళనలతో కొంత ప్రభుత్వం ఇరకాటంలో పడినట్లయింది. భూ కబ్జాలు, 22 ఎ వివాదం, హైడ్రా కూల్చివేతలు, తాజాగా విద్యార్థుల పక్షాన పోరుబాట పట్టింది. పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా బీఆర్ఎస్ నిలబడింది. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం జనంలోనే ఉంటున్నారు. తొలుత వెయ్యి రోజుల పాలనపై 'పోరుబాట'కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో ప్రభుత్వ వైఫల్యాలపై అధికారికంగా ఛార్జ్‌షీట్ విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ అమలు చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు "బాకీ కార్డ్స్" ప్రచారాన్ని తిరిగి ప్రారంభించారు. వినూత్న నిరసనల షెడ్యూల్ లు రం రోజుల పాటు వివిధ వర్గాల సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ప్రపంచపటాలు పరిశీలించండిసెప్టెంబర్ 3న వ్యవసాయం, రుణమాఫీ, ఉచిత విద్యుత్ సమస్యలపై రైతు సమావేశాలు నిర్వహిస్తుంది. సెప్టెంబర్ 4న మహిళా సమస్యలు, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనుంది. సెప్టెంబర్ 5న రూ. 12,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగ క్యాలెండర్ ఆలస్యంపై భారీ ర్యాలీలు నిర్వహించనుంది. సెప్టెంబర్ 6న నగరంలో తాగునీరు, మౌలిక సదుపాయాల కొరతపై ఆటోలతో నిరసన తెలియజేయనుంది. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జిల్లా, మండల కేంద్రాల్లో అధికారులకు వినతిపత్రాల సమర్పించనుంది. ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన 22ఎ నిషేధిత జాబితా సమస్య వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై హరీష్ రావు న్యాయ విచారణ కోరుతూ సభను స్తంభింపజేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు మరియు వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చైతన్యపరుస్తూ తన రాజకీయ వేగాన్ని అంచెలంచెలుగా పెంచుతోంది.

# కమలం వైపు కొండా చూపు...





హైదరాబాద్, తెలంగాణ రాజకీయంలో దశాబ్దాలుగా తమకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకున్న కొండా సురేఖ – మురళి దంపతుల రాజకీయ ప్రస్థానం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో పార్టీ అధిష్ఠానానికి, స్థానిక ఎమ్మెల్యేలకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. సొంత పార్టీలోనే సొంత సహచరులు కొండాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుండటంతో, వారి కాంగ్రెస్ ప్రయాణం దాదాపు క్లైమాక్స్‌కు చేరిందనే చర్చ జోరందుకుంది. గతంలో బీఆర్ఎస్ శ్రేణులతో తీవ్రస్థాయిలో శత్రుత్వం పెంచుకుని ఆ పార్టీని వీడి రావడం, కెటిఆర్ , బిఆర్ఎస్ అధినాయకత్వంపై తీవ్ర విమర్శలు చేయడంతో తిరిగి కేసీఆర్ గూటికి వెళ్లే తలుపులు పూర్తిగా మూసుకుపోయాయి. ఇక మిగిలిన ఒకే ఒక ప్రధాన జాతీయ ప్రత్యామ్నాయం బీజేపీ . ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, సొంత కేడర్ ఉన్న కొండా దంపతులకు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో బీజేపీ వైపు చూడక తప్పని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్‌లో విమర్శల సెగ, బీఆర్ఎస్‌తో మూసుకుపోయిన తలుపులు.. ఇప్పుడు కొండా దంపతులకు మిగిలిన ఒకే ఒక ప్రధాన ద్వారం బీజేపీ! అయితే క్రమశిక్షణకు ప్రాధాన్యమిచ్చే కమలం పార్టీలో వీరి దూకుడు నైజంతో ఉండగలరా అన్నది కూడా అప్పుడే అందరికీ వస్తున్న సందేహం. మరోవైపు తెలంగాణలో బలమైన బీసీ నాయకత్వం కోసం శోధిస్తున్న బీజేపీకి కూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పట్టున్న బిసి నేతలు అవసరం ఎంతైనా ఉంది. బలమైన బీసీ సామాజిక వర్గాలకు చెందిన కొండా జంటను చేర్చుకోవడం ద్వారా వరంగల్, పరకాల, భూపాలపల్లి

నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయవచ్చని బీజేపీ భావించే అవకాశం ఉంది. ఈ వ్యూహంలో భాగంగానే, ముందస్తుగా కుమార్తె సుస్మితను బీజేపీలోకి పంపి, ఆ తర్వాత శాసనసభ ఎన్నికల సమయానికి సురేఖ-మురళి దంపతులు నేరుగా కమలం గూటికి చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అయితే, అసలు సమస్యల్లా కొండా దంపతుల ఫైర్‌బ్రాండ్ పొలిటికల్ స్టైల్. కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ, ప్రజాస్వామ్య వాతావరణం ఉన్న పార్టీలలో వారు చూపించిన స్వతంత్ర వైఖరి, దూకుడు రాజకీయం బీజేపీ కల్చర్‌కు పూర్తిగా భిన్నమైనవి. బీజేపీ అనేది కేంద్ర నాయకత్వం, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, ఖచ్చితమైన పార్టీ క్రమశిక్షణ ఆధారంగా నడిచే సంస్థ. పార్టీ గీత దాటి మాట్లాడితే ఎంతటి నేతలనైనా పక్కన పెట్టే నైజం బీజేపీది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సొంత సీఎంపైనే తిరుగుబాటు బావుటా ఎగరేసినట్లుగా ముద్రపడిన కొండా దంపతులు, బీజేపీలోని విధివిధానాలకు అలవాటు పడి ఇమడగలరా అన్నది పెద్ద ప్రశ్నార్థకం. వరంగల్ జిల్లా బీజేపీలో ఇప్పటికే ఉన్న స్థానిక నేతలతో కొండా దంపతులకు ఆధిపత్య పోరు తప్పకపోవచ్చు. ఏది ఏమైనా, రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి బీజేపీ లోకి అడుగుపెట్టడం ఒక ఎత్తయితే, అక్కడి కట్టుబాట్లను తట్టుకుని నిలబడటం కొండా దంపతులకు అతిపెద్ద సవాలుగా మారనుంది..

**జనసేనలోకి సుస్మిత**

రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఇటీవల మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మితతో పాటు రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి వంటి నేతలు సొంత పార్టీపై విమర్శలు చేశారు. తాజాగా.. రాష్ట్ర రాజకీయాల్లో మరో ఆసక్తికర ప్రచారం తెరపైకి వచ్చింది. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నారంటూ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత పరిణామాలు, పరకాల రాజకీయాల నేపథ్యంలో ఆమె జనసేన వైపు అడుగులు వేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ ప్రచారాన్ని సుస్మితగానీ, జనసేనగానీ ఇప్పటివరకు అధికారికంగా ధ్రువీకరించలేదు. కొండా కుటుంబానికి కాంగ్రెస్ నేతలతో పొసగటం లేదు. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలన్న సుస్మిత ఆకాంక్ష ఈ పరిణామాలకు కేంద్రంగా మారినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో పరకాల టికెట్ తనకు దక్కాలని ఆమె కోరుకుంటున్నారు. తానే అక్కడి నుంచి పోటీ చేస్తానని.. పార్టీ నుంచి అవకాశం రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ఇప్పటికే ప్రకటించారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో వివాదానికి దారితీశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. దీనిపై మంత్రి సురేఖ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి వివరణ ఇచ్చినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ఈ పరిణామాలకు జనసేన అంశం కూడా జత కావడంతో ఆసక్తి మరింత పెరిగింది. తెలంగాణలో తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకునే దిశగా జనసేన క్రమంగా కార్యాచరణను విస్తరిస్తోంది. ముఖ్యంగా యువత, కొత్త రాజకీయ శక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న వ్యూహంలో భాగంగా పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే సుస్మితతో జనసేన నేతలు చర్చలు జరుపుతున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇటీవల వైద్యారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రకటించడం కూడా తెలంగాణలో పార్టీ విస్తరణపై చర్చకు దారితీసింది.

# తెలంగాణ...కాంగ్రెస్ కయ్యం



**(మహబూబ్‌నగర్ జర్నలిస్టు బండివిజయ్ కుమార్)**

ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రధానంగా చర్చనీయాంశమైన అంతర్గత వివాదం మంత్రి కొండా సురేఖ వ్యవహారం. అలాగే వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి వ్యవహారం. దీనితో పాటు కాంగ్రెస్--బీఆర్ఎస్, కాంగ్రెస్--బీజేపీ మధ్య రాజకీయ ఘర్షణలు కూడా తీవ్రంగా ఉన్నాయి.

కొండా సురేఖ--రేవంత్‌రెడ్డి వివాదం

మంత్రి కొండా సురేఖపై పార్టీ క్రమశిక్షణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉన్నట్లు తాజా సమాచారం.

సీఎం రేవంత్‌రెడ్డిపై సురేఖ చేసిన బహిరంగ వ్యాఖ్యలు, ఆమె కుటుంబానికి సంబంధించిన రాజకీయ పరిణామాలు వివాదాన్ని మరింత పెంచాయి.సురేఖను కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే సురేఖ మాత్రం తాను రాజీనామా చేయబోనని స్పష్టం చేసినట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి.

ఈ అంశంపై ఢిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌లో "స్థానికులు--వలస వచ్చిన నేతలు" చర్చకాంగ్రెస్‌లో పాత కాంగ్రెస్ నేతలు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల మధ్య ఆధిపత్య పోరు కూడా అప్పుడప్పుడు బయటపడుతోంది. ముఖ్యంగా మంత్రి వర్గం, పార్టీ పదవులు, నియోజకవర్గాల రాజకీయాలపై అసంతృప్తి ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

బీఆర్ఎస్‌తో ఢీ

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 1,000 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తోంది. హామీల అమలు, రైతు రుణమాఫీ, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై బీఆర్ఎస్ చార్జ్‌షీట్ విడుదల చేసింది.

బీజేపీతో ఘర్షణ

హైదరాబాద్, నల్గొండ ప్రాంతాల్లో కాంగ్రెస్--బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు, నాయకుల ఇళ్ల ఆరోపణలు కూడా రాజకీయ ఉద్రిక్తతను పెంచుతున్నాయి.

## సీఎం, అవినీతి ఆరోపణల మంత్రులపై చర్యలు తీసుకోవాలన్న కొండా సురేఖ ధైర్యంపై చర్చ!

తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ ఢిల్లీ కేంద్రంగా తనపై చర్యల కంటే ముందే సీఎం రేవంత్ రెడ్డిపై, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులపై చర్యలు తీసుకోవాలని మళ్లీ సంచలనం సృష్టించారు. తన కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో పార్టీలో ఒత్తిడి పెరగడంతో ఆమె ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశమయ్యారు. ఢిల్లీ వేదికగానూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వెనుక ధైర్యం ఏమిటి అన్నది చర్చ జరుగుతుంది.కొండా సురేఖ కుమార్తె మాటల దుమారం ఆగస్టు 19న వరంగల్‌లో జరిగిన కొండా సురేఖ పుట్టినరోజు వేడుకల్లో ఆమె కుమార్తె సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరకాల నియోజకవర్గం టికెట్‌పై సీఎం నిర్ణయాలను ప్రశ్నించారు. సీఎం అని కూడా చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేసి, హెచ్చరికలు జారీ చేశారు. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.షోకాజ్ నోటీసులకు సురేఖ సమాధానం వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు సహా పలువురు ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చిన కొండా సురేఖ నాకు తన కుమార్తె వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని, తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని సమాధానం ఇచ్చారు. అయినా కొండా సురేఖ కుమార్తె మాటలను ఖండించలేదు. ఢిల్లీలో కొండా సురేఖ చెప్పిందిదే సెప్టెంబర్ 2-3, 2026న అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీ చేరుకున్న సురేఖ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లను కలిశారు. మీడియాతో మాట్లాడుతూ నా కుమార్తె మాట్లాడినదానికి నాపై చర్యలు తీసుకోవద్దు. ఆమె స్వతంత్ర వ్యక్తి, పెళ్లి చేసుకుని వెళ్ళిపోయిన ఆమె అభిప్రాయాలకు నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదని చెప్పానని అన్నారు.రేవంత్ రెడ్డిని, ఇతర మంత్రులను టార్గెట్ చేసిన కొండా సురేఖ నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. పదేళ్లు తానే సీఎం అని ఎలా చెప్పగలరు? ఎమ్మెల్యే టికెట్లు ఎవరికి ఇవ్వాలో సీఎం ఎలా నిర్ణయిస్తారు? భట్టి విక్రమార్క, పొంగులేటి వంటి వారిపై కమీషన్ల ఆరోపణలు ఉన్నా చర్యలు తీసుకోరా? బీసీ మహిళకు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. ఆమెను రాజీనామా చేయమని ఎవరూ అడగలేదని, అధిష్ఠానం నిర్ణయం కోసం చూస్తున్నానన్నారు. కాంగ్రెస్ పాలనలో మైనస్ లను ఎత్తి చూపిన సురేఖ సీఎం, పార్టీలోని బలమైన వర్గాల ఒత్తిడి బీసీ మంత్రులపై, ఇతరులపై ఉందని సురేఖ చెప్పే ప్రయత్నం చేశారు. ఇది అధిష్ఠానం దగ్గర గత కొంత కాలంగా ఉన్న అంశంగా చర్చ జరుగుతుంది. తన కుమార్తె వ్యాఖ్యలను పూర్తిగా తన నుంచి వేరు చేస్తూ, స్త్రీ స్వాతంత్ర్యం, రాహుల్ గాంధీ మాటలను గుర్తు చేస్తున్నారు. బీసీ మహిళగా తనను లక్ష్యం చేసుకున్నారని, పార్టీలో డబుల్ స్టాండర్డ్స్ ఉన్నాయని బహిరంగంగా చెప్పారు. సురేఖ ధైర్యం వెనుక... రాజకీయ వర్గాలలో చర్చ అవినీతి ఆరోపణలు ఉన్న ఇతర మంత్రులపై చర్యలు లేకపోవడాన్ని ప్రశ్నించడం వంటి అనేక కారణాలు కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వ పాలనలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నారు. అంతేకాదు తన మీద ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని, మంత్రిగా తనది బెస్ట్ పర్ఫార్మెన్స్ అని చెప్పటం, తాను పద్మశాలి, మున్నూరు కాపు సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధినని కూడా చెప్పటం సురేఖ ధైర్యం వెనుక ఉన్న కారణాలుగా చర్చ జరుగుతుంది.కాంగ్రెస్ అధిష్టానానికి చాలా సెన్సిటివ్ అంశంగా కొండా సురేఖ వ్యవహారం బలమైన వాయిస్ వినిపించి కాంగ్రెస్ అధిష్టానాన్ని డోలాయమాన స్థితిలోకి నెట్టిన సురేఖ తనపైన వేటు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ లోపాలను కచ్చితంగా బాహాటంగా చెప్పే అవకాశం ఉంది. ఇప్పటికే రాజగోపాల్ రెడ్డి వంటివారు సీఎం కు వ్యతిరేకంగా వాయిస్ వినిపిస్తున్న వేళ మరికొన్ని అసమ్మతి గళాలు కూడా బయటకు వచ్చే అవకాశం లేకపోలేదు. కనుక సురేఖ వ్యవహారం కాంగ్రెస్ అధిష్టానానికి చాలా సెన్సిటివ్ అంశంగా మారింది.

# బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు

హైదరాబాద్, ఏడేళ్ల విరామం అనేది చిన్న విషయం కాదు, ముఖ్యంగా విస్తృతంగా వాణిజ్యం చేసుకుంటూ, సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా తరచుగా విభేదించే రెండు పొరుగు దేశాలైన భారత్, చైనాల విషయంలో ఇది మరింత ముఖ్యమైనది. ఇప్పుడు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనపై వార్తలు వస్తున్నాయి. ఆయన సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కానున్నారు. ఆయనతో పాటు సుమారు 400 మంది అధికారులతో కూడిన ఒక పెద్ద ప్రతినిధి బృందం రావచ్చని సమాచారం. హోటళ్లను సమీక్షిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యటన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అయినప్పటికీ, షీ భారతదేశానికి వస్తున్నారని బీజింగ్ ఇంకా ప్రకటించలేదు. సన్నాహాలు ఇంత విస్తృతంగా ఉంటే, ప్రకటనలో ఎందుకీ ఆలస్యం? చివరి నిమిషం వరకు చైనా తన వ్యూహాలను గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తోందా? లేక మోదీ, షీల మధ్య ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అజెండా ఇంకా ఖరారు కాలేదా? మీడియా నివేదికల నుంచి వస్తున్న కొన్ని వార్తల తర్వాత ఈ ప్రశ్నలు మరింత పెద్దవిగా మారాయి. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారతదేశాన్ని సందర్శించారు. ఆయన మహాబలిపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు . సముద్ర తీరంలో ఇద్దరు నాయకులు ఉన్న ఫోటోలు వార్తల్లో ప్రముఖంగా నిలిచాయి. అప్పటి వాతావరణం భిన్నంగా ఉండేది. కొన్ని నెలల తర్వాత, గాల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలో భారత, చైనా సైనికులు మరణించారు. సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరు దేశాలు భారీ సంఖ్యలో సైనిక బలగాలను మోహరించాయి. చైనా యాప్‌లపై భారత్ కఠిన చర్యలు చేపట్టింది. పెట్టుబడులు, వాణిజ్యం కూడా కష్టంగా మారాయి. అక్టోబర్ 2024లో గస్తీలు , దళాల ఉపసంహరణపై కొంత ఒప్పందం కుదిరింది. చర్చలు పునఃప్రారంభమయ్యాయి, కానీ సంబంధాలలో ఏర్పడిన చీలిక మాత్రం నయం కాలేదు. ఇప్పుడు, ఒకవేళ షీ భారతదేశానికి వస్తే, ఆయన విమానం కేవలం ఒక విదేశీ అతిథిని మాత్రమే తీసుకురాదు. అది తనతో పాటు ఏడేళ్ల ఉద్రిక్తతను, గాల్వాన్ లోయ జ్ఞాపకాలను, భవిష్యత్తుపై ఎన్నో ఆశలను కూడా తీసుకువస్తుంది.ప్రపంచ వాణిజ్యం చుట్టూ ఒక కొత్త ఘర్షణ మొదలవుతోంది. అమెరికా ఒత్తిడి పెరిగింది. చైనా కొత్త మార్కెట్లను, బలమైన భాగస్వాములను కోరుకుంటోంది. భారతదేశం ఒక ప్రధాన ప్రపంచ మార్కెట్ , గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా కూడా మారింది. భారతదేశంతో ఘర్షణలు కొనసాగించడం చైనాకు కూడా ప్రయోజనకరం కాదు, ముఖ్యంగా అది బహుముఖంగా ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో. అందుకే షీ సంభావ్య పర్యటన ఆకస్మిక స్నేహ సంకేతం కాదు. అది చైనాకు ఒక అవసరం కావచ్చు. అయితే, తన సంబంధాలను చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్న ఏకైక దేశం చైనా మాత్రమే కాదు. సరిహద్దులో నిరంతర ఉద్రిక్తతను భారత్ కూడా కోరుకోవడం లేదు. దీర్ఘకాలిక సైనిక మోహరింపులు ఖర్చుతో కూడుకున్నవి. వాణిజ్య అనిశ్చితి భారతీయ కంపెనీలపై కూడా ప్రభావం చూపుతుంది ఇద్దరూ సంభాషణ కోరుకుంటున్నారు.



# ఓల్డ్ సిటీలో మెట్రో అడుగులు... 833 స్థలాల స్వాధీనం

హైదరాబాద్, హైదరాబాద్ పాతనగరం మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఊఓఖీఒ, ఊంఓఒ అదనపు ఎండీ బి.అజిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. మొత్తం 888 ప్రభావిత ఆస్తుల్లో 833 ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 55 ఆస్తుల్లో ఉన్న వారసత్వ, పురాతన భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యుత్, నీటి పైపులు తదితర యుటిలిటీల తరలింపును, ఆస్తుల తొలగింపును వేగవంతం చేసి త్వరగా ఆర్వోడబ్ల్యూ అందుబాటులోకి తేవాలని సూచించారు. హైదరాబాద్ పాతనగరం మెట్రో రైలు విస్తరణ పనులనుమరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. మెట్రో కారిడార్ నిర్మాణానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, ఆస్తుల తొలగింపు, యుటిలిటీల తరలింపు పనులను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ( ఊఓఖీఒ ), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ( ఊంఓఒ ) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి ఆదేశించారు. ఇవాళ ఆయన ఓల్డ్‌సిటీలో దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ ఎస్.భాస్కర్‌రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కారిడార్ అభివృద్ధికి మొత్తం 888 ప్రభావిత ఆస్తులను గుర్తించగా..



ఇప్పటివరకు 833 ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన 55 ఆస్తులకు సంబంధించి వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు ఉండటంతో వాటి విషయంలో తీసుకుంటున్న చర్యలపై అజిత్‌రెడ్డి సమీక్షించారు. చారిత్రక నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా, మెట్రో పనులకు అవసరమైన మార్గాన్ని సిద్ధం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించాలని సూచించారు. మెట్రో కారిడార్‌లో విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ పైప్‌లైన్లు తదితర యుటిలిటీలు పనులకు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు ఎండీ ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ప్రభావిత ఆస్తుల తొలగింపును కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పాతనగరం మెట్రో పనులను వేగంగా పూర్తిచేసి స్థానిక ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో పనులకు స్థానిక ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, వారు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు.

# అధ్యక్షా పదవులు ఎప్పుడు...



హైదరాబాద్ ,తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్ల సమయం గడుస్తున్నా, పార్టీ కోసం పని చేసిన క్షేత్రస్థాయి కార్యకర్తలను కాంగ్రెస్ నాయకత్వం కనీసం పట్టించుకోకపోవడంపై పార్టీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ పదవులు, అధికారిక ప్రాధాన్యతలకే పరిమితమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కార్యకర్తల గుర్తింపు విషయంలో వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరుకు అద్దం పడుతోంది.సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు, వివిధ కార్పొరేషన్లు , స్థానిక నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం వెంటనే ప్రతిపాదనల జాబితాను అందజేయాలని మహేష్ గౌడ్ పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కోరినప్పటికీ, వారి నుంచి ఆశించిన స్పందన రాకపోవడం శోచనీయం. నియోజకవర్గ స్థాయిలో కష్టపడిన నాయకుల వివరాలను పంపాల్సిందిగా పదే పదే సూచిస్తున్నా, నేతలు జాబితాలను పంపడంలో జాప్యం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో 70 శాతం పదవులను ఏళ్లనుంచి పార్టీని నమ్ముకుని ఉన్న పాతవారికి, 30 శాతం పదవులను కొత్తగా వచ్చిన వారికి సిఫార్సు చేయాలని స్వయంగా పార్టీ అధినేతే బతిమాలుతున్నట్లుగా కోరుతున్నా నేతలు పట్టించుకోకపోవడం పట్ల కేడర్ తీవ్ర ఆగ్రహంతో ఉంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు పదవులు, ప్రాధాన్యతలు దక్కితే చాలన్నట్లుగా కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన సాధారణ కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యలు చెప్పుకుందామన్నా మంత్రులు, ఎమ్మెల్యేల దర్శనం దొరకని పరిస్థితి నెలకొంది. కనీసం తమకు రావలసిన నామినేటెడ్ పోస్టుల విషయంలోనైనా న్యాయం జరుగుతుందా అంటే, నేతల అలసత్వం వల్ల ఆ ప్రక్రియ కూడా మూలనపడిపోతోందని కింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను గౌరవించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ స్వార్థ రాజకీయాలను, వర్గపోరును పక్కనపెట్టి తక్షణమే నామినేటెడ్ పోస్టుల జాబితాలను టీపీసీసీకి పంపించకపోతే, కింది స్థాయిలో మొదలైన ఈ అసంతృప్తి జ్వాలలు పార్టీకి పెద్ద గండంగా మారే ప్రమాదం ఉంది.

# నైట్ లైఫ్ కోసం ప్రత్యేకబస్సులు




హైదరాబాద్, హైదరాబాద్‌లో రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి, ముఖ్యంగా రాత్రి షిఫ్టుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అత్యంత కీలకమైన, తీపి కబురు అందించింది. నగరంలో నైట్‌లైఫ్ వేగంగా విస్తరిస్తున్న వేళ అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రయాణికులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వ పరిష్కారం చూపే దిశగా ఆర్టీసీ అడుగులు వేసింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నగరవ్యాప్తంగా ప్రధాన కారిడార్లలో రాత్రి సమయాల్లో నిరంతరాయంగా బస్ సర్వీసులను పునరుద్ధరిస్తున్నట్టు సంస్థ అధికారికంగా ప్రకటించింది. రాత్రి 11 గంటల నుంచి ఉందయం 5 గంటల వరకు ఈ నైట్ బస్ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి.రాత్రి వేళల్లో ఆటోలు, ప్రైవేటు క్యాబ్ డ్రైవర్ల ఇష్టారాజ్యంగా వసూలు చేసే అడ్డగోలు ఛార్జీలతో జేబులు ఖాళీ అవుతున్నాయన్న సామాన్య, మధ్యతరగతి ప్రయాణికుల సుదీర్ఘకాలపు ఆవేదనకు ఈ నిర్ణయంతో ఎండ్ కార్డు పడనుంది. ఐటీ హబ్‌లైన్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలతోపాటు నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లు, బస్ స్టేషన్లను కలుపుతూ ఈ ప్రత్యేక నైట్ బస్‌లను నడపనున్నారు. ఐటీ రంగ ఉద్యోగులు, రాత్రి వేళల్లో పని చేసే హాస్పిటల్ సిబ్బంది, హోటల్ రంగానికి చెందిన కార్మికులు, ఇతర సుదూర ప్రాంతాల నుంచి అర్ధరాత్రి వేళల్లో నగరానికి చేరుకునే రైలు, బస్ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సేవలను పునరుద్ధరించినట్టు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. కోఠీ నుంచి ఐటీ పార్కులు, పారిశ్రామిక వాడలను కలుపుతూ పటాన్‌చెరు వరకు నాలుగు 222o సర్వీస్‌లు అందుబాటులో ఉంటాయి. ఇది కోఠీ, అబిడ్స్, లక్డీకాపూల్, బషీర్‌బాగ్, ఉస్మానియా యునివర్శిటీ, గట్టలబేగంపేట్, కొండాపూర్, కోకాపేట, మీదుగా పటాన్ చెరు చేరుకోవచ్చు. ఈ బస్ రాత్రి 11.40 గంటలు బయల్దేరి చివరి స్టాప్‌కు 4.30 చేరుకుంటుంది. ప్రతి 45 నిమిషాలకు ఒక బస్ ఉంటుంది. సీబీఎస్– పటాన్‌చెరు సబర్బన్ కారిడార్(రూట్ నెంబర్ 218)మహాత్మా గాంధీ బస్ స్టేషన్, అఫ్జల్ గంజ్ ప్రాంతాల నుంచి పశ్చిమ హైదరాబాద్ శివార్లకు ప్రయాణించే వారి కోసం రూట్ నెంబర్ 218 అత్యంత సౌకర్యవంతంగా ఉండనుంది. సీబీఎస్, కోఠీ, లక్డీకాపూల్, ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, కేపీహెచ్‌బీ, మియాపూర్, లింగపల్లి, రామచంద్రాపురం మీదుగా పటాన్ చెరు చేరుకోవచ్చు. ఈ రెండు స్టేషన్ల వద్ద రాత్రి 11.25 నిమిషాలకు బయల్దేరి 3.05 గంటలకు ముగుస్తుంది.సికింద్రాబాద్ ? పటాన్ చెరు ఐటీ అండ్ ఇండస్ట్రియల్ లైన్ (రూట్ నంబర్ 219)రైల్వే స్టేషన్‌కు అర్ధరాత్రి వేళల్లో చేరుకునే వేల మంది ప్రయాణికులకు, కూకట్‌పల్లి, ఐటీ రంగానికి ప్రయాణించే ఐటీ ఉద్యోగుల కనెక్టివిటీ కోసం రూట్ నంబర్ 219 సిద్ధం చేశారు. ఈ రూట్ బస్ సికింద్రాబాద్, ప్యారడైజ్, ట్యాంక్‌బండ్, బోయిన్‌పల్లి, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగా పటాన్చెరు చేరుకుంటుంది. మొదటి బస్సు రాత్రి 11.20 గంటలకు బయల్దేరనుంది. చివరి బస్సు ఉదయం 3 గంటలకు బయలుదేరుతుంది. ప్రతి 70 నిమిషాలకు ఒక సర్వీసు నడుపుతారు.

# రేవంత్ పట్టు కోల్పోతున్నారా



హైదరాబాద్ ,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చుట్టూ జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ శ్రేణుల్లోనే తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఓ రకమైన పరిస్థితి ఉన్నప్పుడు విదేశీ పర్యటన ముగించుకుని సీఎం శంషాబాద్ విమానాశ్రయంలో దిగినప్పుడు కేవలం ఒకే ఒక్క జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే తప్ప మరే ఇతర ముఖ్య నేతలూ స్వాగతం పలికేందుకు రాలేదు. ఉదయం పది గంటలకు పిలిచిన ఎమ్మెల్యేల అత్యవసర సమావేశానికి మెజారిటీ ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టడం అధికార పార్టీలో నెలకొన్న సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది. సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌కు మంత్రులు తీరిగ్గా, ఆలస్యంగా హాజరుకావడం క్షేత్రస్థాయిలో పార్టీ అధినేత పట్ల ఉండాల్సిన కమాండింగ్ తీరును ప్రశ్నించేలా చేస్తోంది.ప్రస్తుత రాజకీయ సమీకరణాలు, పార్టీలో ఉన్న సంఖ్యాబలం ప్రకారం కనీసం 50 నుంచి 60 మంది ఎమ్మెల్యేలు, మంత్రుల బలప్రదర్శన సహజంగా కనిపించాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో అధినేత మాటకు తిరుగులేని ఆధిపత్యం ఉండేది. అసంతృప్తి ఎంత ఉన్నా వైఎస్సార్ కనుసన్నల్లో ఉండేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు పరుగులు తీసేవారు. కానీ నేడు రేవంత్ రెడ్డి విషయంలో అంతటి రాజకీయ భయం, క్రమశిక్షణ కనిపించడం లేదు. ప్రెస్‌మీట్లలోనూ కేవలం కొద్దిమంది మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే కనిపించడం వల్ల.. వారే రేవంత్ వర్గీయులని, మిగిలిన వారంతా వ్యతిరేకులనే ప్రచారం ప్రజల్లోకి వెళ్లేందుకు ఆస్కారం కల్పిస్తోంది.ఒక ప్రాంతీయ లేదా రాష్ట్ర స్థాయి అగ్రనేతకు ఉండాల్సిన ప్రధాన బలం రాజకీయ పట్టు. ముఖ్యమంత్రి కార్యాలయం, రేవంత్ రెడ్డి తరపు నుంచి ఏదైనా ఆదేశం వచ్చిందంటే.. నాయకులు తమ వ్యక్తిగత అసంతృప్తిని పక్కన పెట్టి శిరసావహించే స్థాయి అధికారం, విశ్వసనీయత ఉండాలి. అయితే, గ్రూపు రాజకీయాలకు చిరునామా అయిన కాంగ్రెస్ సంస్కృతిలో పలువురు సీనియర్ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు స్వతంత్రంగా వ్యవహరిస్తుండటంతో అధికార కేంద్రం ఎక్కడ ఉందనే అయోమయం నెలకొంది. సమన్వయ లోపాలు విపక్షాల విమర్శలకు, పార్టీలో అసమ్మతి రగులుతోందన్న కథనాలకు బలం చేకూరుస్తున్నాయి.ఈ వైఫల్యాలన్నింటినీ గమనిస్తే రేవంత్ రెడ్డికి పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలను నడిపించే ఒక సమర్థవంతమైన పొలిటికల్ మేనేజర్ లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో వైఎస్సార్‌కు కేవీపీ రామచంద్రరావు లాంటి వ్యూహకర్తలు తెరవెనుక ఉండి అసంతృప్తులను బుజ్జగించడం, మంత్రులు-ఎమ్మెల్యేలను సమన్వయం చేయడం, హైకమాండ్‌కు సీఎం బలాన్ని ప్రదర్శించడం వంటి పనులను పకడ్బందీగా నిర్వహించేవారు. రేవంత్ రెడ్డి స్వయంగా దూకుడుగా ఉన్నప్పటికీ, ఆయన తరపున పార్టీలోని విభిన్న వర్గాలను ఏకతాటిపైకి తెచ్చే బలమైన అంతర్గత సమన్వయకర్త లోపం స్పష్టంగా కనిపిస్తోంది.

# కొండా, కోమటిరెడ్డికి గులాబీ భరోసా

హైదరాబాద్ ,రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీ సరైన సవాల్ కెసిఆర్ కు విసర లేకపోయింది. కెసిఆర్ కొడుతుంటే పడింది. కెసిఆర్ తిడుతుంటే పడింది. కెసిఆర్ తొక్కుతుంటే పాతాళం దాకా వెళ్ళిపోయింది. అంతేతప్ప కేసీఆర్ కు కౌంటర్ ఇచ్చే సాహసం కాంగ్రెస్ పార్టీ చేయలేకపోయింది.తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రెండు పర్యాయాలు అధికారంలోకి రాలేకపోయింది అంటే ఆ పార్టీలో నాయకత్వ లోపం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చివరికి రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం అలానే ఉందంటే.. ఆ పార్టీలో నాయకత్వం ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఒకసారిగా పార్టీ పరిస్థితి మారిపోయింది. కెసిఆర్ కు సవాల్ కాదు.. కెసిఆర్ పీఠాన్ని పక్కకు జరిపి చూపించాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డికి బయట పల్లకి మోత ఉన్నప్పటికీ.. ఇంట్లో మాత్రం ఈగల మోత ఉంది. అదే అతడికి ఇప్పుడు ఇబ్బందికరంగా మారింది.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేసినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా గులాబీ మీడియా బీభత్సంగా కథనాలు ప్రసారం చేసింది. కేవలం బొగ్గు కాంట్రాక్టు కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపిలో చేరారని ఆరోపణలు చేసింది. ఆ విషయాన్ని ఎన్నికలకు ముందు విపరీతంగా ప్రచారం చేసింది. తద్వారా మునుగోడు ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ కమ్యూనిస్టుల సహాయంతో విజయం సాధించింది.నాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యతిరేకంగా రాసిన నమస్తే తెలంగాణ.. వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసిన టీ న్యూస్ కు ఇప్పుడు హఠాత్తుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గొప్పవాడిగా మారిపోయాడు. ఆ పత్రికలో.. ఆ చానల్లో రాజగోపాల్ రెడ్డికి విపరీతమైన



ప్రయారిటీ లభిస్తుంది. దీనికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అతడు పరోక్షంగా విమర్శిస్తూ ఉండడమే.. అందువల్లే ఆ పత్రికకు రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు అత్యంత ఆప్తుడిగా మారిపోయాడు. నమస్తే తెలంగాణ అంటే.. టీ న్యూస్ అంటే మరి ఏదో కాదు.. అవి పరోక్షంగా కేసీఆర్ మానస పుత్రికలు. కెసిఆర్ మానస పుత్రికల లాంటి మీడియాలో వార్తలు వచ్చాయంటే.. కచ్చితంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేసిఆర్ కు ఇప్పుడు అత్యంత ఆప్తుడు.ఆమధ్య సినీ నటుడు నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య విడాకుల విషయంలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు గులాబీ మీడియా విపరీతమైన ప్రయారిటీ ఇచ్చింది. సురేఖ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటూ కథనాలను పబ్లిష్ చేసింది. చివరికి కేటీఆర్ కూడా సురేఖ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. సురేఖ కుమార్తె ఇటీవల ముఖ్యమంత్రి మీద విమర్శలు చేయడంతో హఠాత్తుగా గులాబీ మీడియాకు కొండా సురేఖ బీసీ నాయకురాలుగా కనిపిస్తోంది. బీసీ నాయకురాలి మీద కుట్ర అంటూ వార్తలను పబ్లిష్ చేస్తోంది. ద్వంద్వ ప్రమాణాల గులాబీ పాత్రికేయాన్ని బయటపడుతోంది.

# ఫాస్టాగ్ నుంచే నేరుగా ఈ-చలాన్ కట్!

హైదరాబాద్, హైదరాబాద్ వాహనదారులకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు బిగ్ అలర్ట్ ఇస్తున్నారు. రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే ఇకపై కేవలం ఫోన్‌కు వచ్చే చలాన్ మెసేజ్ చేయడం కాదు. మీరు సిగ్నల్ జంప్ చేసినా, లిమిట్‌కు మించి స్పీడ్ వెళ్లినా, పార్కింగ్ స్థలంలో వాహనాన్ని నిలిపి ఉంచినా మీ ఫాస్టాగ్ నుంచి జరిమానా సొమ్ము ఆటోమేటిక్‌గా కట్ కాబోతోంది. దీన్ని త్వరలోనే అమలు చేయడానికి సైబరాబాద్‌ట్రాఫిక్ పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల రద్దీ, బాధ్యతారహితమైన డ్రైవింగ్,భారీగా పేరుకుపోతున్న ఈ-చలాన్ బకాయిలకు పరిష్కారం చూపేందుకు సైబరాబాద్ పోలీసులు ఈ సరికొత్త వ్యూహాన్ని అమలు చేయనున్నారు. టెక్నాలజీని వినియోగించుకొని రోడ్డు భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా ఈ ఫాస్టాగ్ చలాన్ ఆటో డెబిట్ విధానంపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో పోలీసులు విస్తృత సంప్రదింపులు జరుపుతున్నారు. అనుమతులు లభించిన వెంటనే ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.

సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ నిర్వహించిన 20వ వార్షికోత్సవ సదస్సులో ఈ సంచలన ప్రతిపాదన చేశారు. రహదారి భద్రత- సాంకేతికత, పౌరుల భాగస్వామ్యం అనే అంశంపై జరిగిన ప్రత్యేక చర్చా వేదికలో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుస్రీత్ సింగ్ దీనికి సంబంధించిన వివరాలు అందజేశారు. ప్రస్తుతం నగర వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీ ఆధారంగా ఉల్లంఘనలను గుర్తించి ఆటోమేటిక్ ఈ చలాన్లు జారీ చేస్తున్నారు. కానీ చాలా మంది వాహనదారులు ఈ చలాన్లను సకాలంలో చెల్లించడం లేదు. ప్రభుత్వం ఎప్పుడైనా డిస్కౌంట్




లేదా రాయితీ ఇస్తేనే కడదాం అనే ధోరణిలో బకాయిలను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు వాహనదారుల బ్యాంక్ అకౌంట్ లేదా ఫాస్టాగ్ వాలెట్‌తో అనుసంధానించాలని జాయింట్ సీపీ ప్రతిపాదించారు. "కేవలం జరిమానాలు వేయడమే సమస్యకు పరిష్కారం కాదు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించిడంతోపాటు ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అత్యవసరం . రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. ప్రభుత్వం విభాగాలు, టెక్నాలజీ నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు భాగమైతే సురక్షిత నగరాన్ని నిర్మించుకోవచ్చు" ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థలను ఎక్కువగా ఉపయోగించుకోవాలంటే లాస్ట్ మైల్ కనెక్టివిటీని పటిష్టం చేయాలి. మెట్రో స్టేషన్లు, ప్రధాన బస్‌స్టాండ్ల నుంచి కాలనీలు, గమ్యస్థానాలకు చేరడానికి వీలుగా ఫీడర్ బస్‌లు, షటిల్ సర్వీస్‌లు, ఎలక్ట్రిక్ రిక్రూట్‌మెంట్ అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రణాళికలు వేస్తున్నారు. నగరంలోని వ్యాపార కూడళ్ళు, ఐటీ కారిడార్లలో ప్రధాన సమస్యగా మారిన అడ్డదిడ్డ పార్కింగ్‌ను అడ్డుకోవడానికి అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కేంద్రాల విస్తరణ అత్యవసరమని గుర్తించారు.

# కేంద్ర నిధులు ఖర్చు చేయలేని స్థితిలో ఎంపీలు






హైదరాబాద్ , ప్రజలు ఓటు వేసి గెలిపించారు. బ్రహ్మాండమైన మెజారిటీ అందించారు. మా కోసం పని చేయండి అని విన్నవించారు. కానీ గెలిచిన ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు.. ప్రజలు పరోక్షంగా చెప్పిన మాటలను పక్కనపెట్టి.. తమకు కావలసిన పనులు చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 23 మంది పార్లమెంట్, రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. వీరికి గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఎంపీ లాడ్స్ కింద 394.8 కోట్లు నిధులు లభించాయి. వీటిని వివిధ పనుల కోసం ఉపయోగించాల్సిన ఎంపీలు.. వాటిని పక్కన పెట్టారు. ప్రజల కోసం పనికి వచ్చే పనులకు వారు ఖర్చు చేయలేకపోయారు. ఈ విషయం ఏం పవర్డ్ ఇండియన్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో బయటికి వచ్చింది.జాతీయ సగటు నిధుల వినియోగం ఏకంగా 33 శాతం ఉంటే తెలంగాణ రాష్ట్రంలో అతి కేవలం 23 శాతం మాత్రమే ఉంది. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఎంపీలలో కిషన్ రెడ్డి 3.23% నిధులు వినియోగించారు. బండి సంజయ్ 38%.. అరవింద్ 56%.. బలరాం నాయక్ 49 శాతం.. వద్దిరాజు 45%, రాజేందర్ 10.6%, అసదుద్దీన్ 7.6%, రేణుక చౌదరి 2.8%, పార్థసారథి 2.43% నిధులు మాత్రమే ఖర్చు చేశారు. ఆరుగురు ఎంపీలు కేవలం పది శాతం లోపు మాత్రమే నిధులు ఖర్చు చేయడం విశేషం.చాలామంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు జరగడం లేదు. కొన్ని ప్రాంతాలు అయితే సరిగా రోడ్లు కూడా లేవు. వర్షాలు వస్తే రోడ్లమీద మురికినీరు ప్రవహిస్తూ ఉంటుంది.. ఎంపీ నిధులతో రోడ్లు నిర్మించవచ్చు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయవచ్చు. పారిశుధ్యం మెరుగుపరచవచ్చు. ఇంకా అనేక రకాల పనులు చేయవచ్చు. కానీ ఇవేవీ చేయడం లేదు. ఎంపీలు నిధులను ఖర్చు చేయడం లేదు. దీంతో అభివృద్ధి అనేది ఆగిపోతుంది. ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ఎన్నడూ కూడా ఎంపీల నిధులలో కోత విధించలేదు. ఇప్పుడు దండిగా నిధులు విడుదల చేస్తోంది. అయినప్పటికీ ఎంపీలు వాటిని ఖర్చు చేయడంలో విఫలమవుతున్నారు. వాస్తవానికి ఈ నిధులతో ఇంకా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది . కానీ మన ఎంపీలు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా చోద్యం చూస్తున్నారు

# తెలంగాణలో గ్యాంగ్ వార్ నడిపిస్తున్న మంత్రులు.

## రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే కేసులు,అరెస్టులు,దర్యాప్తులు.

*జూబ్లీహిల్స్ కేసు,పోలీస్ పోస్టింగులపై సిట్ వేయాలి.*

*బిఆర్ఎస్ 3.0 పాలనలో పోలీస్ పోస్టింగులపై ట్రిబ్యునల్ వేస్తం.*

*పోలీస్ పోస్టింగులలో సామాజిక న్యాయం పాటించరా*

*జూబ్లీహిల్స్ ఏసిపి,డిసిపి మీద కూడా చర్యలు తీసుకోవాలి.*

*బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్.*



హైదరాబాద్,ఎవరైనా దాడికి గురైతే, అనుభవం గుండె ఉన్న ఏ పోలీసైనా వెంటనే హాస్పిటల్ కి పంపి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారు. కానీ రేవంత్ హోం మంత్రి అయినా తర్వాత అరాచక పాలన సాగుతుంది. గాంధీ మరియు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది, రిజిస్టర్ పోస్ట్ చేసినా పోలీసులు పట్టించుకోలేదనా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు,

తెలంగాణ లో గ్యాంగ్ వార్ నడుస్తుంది. రోడ్డు పక్కన ఉన్న అద్దాల మేడల వెనుక గ్యాంగుల డెన్ లు కూడా ఉన్నాయని తెలుస్తుంది. గ్యాంగ్ ల కొట్లాటలో చిన్న స్థాయి పోలీసులు బలవుతున్నారు. జూబ్లిహిల్స్ లో ముత్తు యాదవ్ అకారణంగా సస్పెండ్ అయ్యారు,. చిట్యాల లో మల్లేష్ అనే ఇన్స్పెక్టర్ కాంగ్రెస్ నాయకునిపై ఎఫ్ఐఆర్ చేసినందుకు చర్యలు తీసుకున్నారు.

రేవంత్ రెడ్డి పాలనలో కింది స్థాయి అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎల్ బి నగర్ లో ఇటీవలే ఒక

కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకొని మరణించారు. ఒత్తిడిని తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. నిన్న డిజిపి మాత్రం అంతా అందంగా బాగానే ఉందని ప్రెస్ మీట్ పెట్టి ఆరు నెలల నేరాల సమీక్ష కార్యాక్రమంలో అంటున్నారు.

జూబ్లీహిల్స్ లో ఘటన జరిగితే, మల్కాజిగిరిలో కేసు నమోదు. నిందితుడు సైబరాబాద్ లో తలదాచుకున్నాడు. హరికృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆగస్టు 20 న మేడిపల్లి లో జీరో ఎఫ్ఐఆర్ నమోదయయింది. జులై 30న కొండా సురేఖ ఒఎస్డి సుమంత్, హరికృష్ణ అనే వ్యక్తికి కాల్ చేసి అర్జెంటు గా మాట్లాడాలి అని పిలిస్తే.. తర్వాత కలుస్తా అని చెప్పినా వినకపోతే.. వెంటనే రెంట్ కార్ తీసుకొని కిరణ్ అనే మిత్రుడితో కలిసి బాధితుడు జూబ్లీహిల్స్ వెళ్లాడు. సుమంత్ పై గతంలో ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండానే టాస్క్ ఫోర్స్ పోలీసులు, రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొండా సురేఖ ఇంటికి వెళ్లగా.. మంత్రి కుమార్తె సుష్మిత అడ్డుపడగా పోలీసులు వెళ్లిపోయారు.

అసలు ఎఫ్ఐఆర్ కాకుండా పోలీసులు ఎలా వెళ్తారు. ఎలా తిరిగొస్తారని అయన ప్రశ్నించారు.

బిఆర్ఎస్ నాయకులను ఎంత బతిమాలినా వదలకుండా తీసుకెళ్తారు. నల్లబాలును ఇంట్లో వాళ్లపై దాడి చేసి మరీ తీసుకెళ్లి జైలుకు పంపారు. ఈ విధంగా పోలీసులు పెద్దల పట్ల ఒక రకంగా, పేదల పట్ల ఒక రకంగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ లో పోలీసులు విద్యార్థుల గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశారు. కోదాడ లో ఒక వ్యక్తి రోడ్డు పై ధర్నా చేస్తే , అక్కడి ఉ న్స్పెక్టర్ దారుణంగా ప్రవర్తించారు. పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉండే డెన్ లో సుమంత్ ఆయన అనుచరులు హరికృష్ణ పై దాడికి పాల్పడ్డారు. రాడ్లతో దాడి చేయగా, చెయ్యి ఫ్రాక్చర్ రక్తపు వాంటింగ్స్ అయినాయి.

దాడి సమయంలో పోలీసు కానిస్టేబుల్స్ వచ్చి బాధితున్ని కాపాడి, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఆ పోలీసులకు ఎలా సమాచారం వచ్చింది.

ఎవరైనా ఫిర్యాదు చేశారా? 100 కి కాల్ వచ్చిందా? ఎలా తెలిసిందో పోలీసు అధికారులు చెప్పాలి. బాధితున్ని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి, ఎందుకు జీడీ ఎంటర్ చేయలేదు? ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు? రేవంత్ రెడ్డి ఏమైనా ఆదేశాలు ఇచ్చారా? ఎఫ్ఐఆర్ చేయొద్దని? జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి కూత వేటు దూరంలో ఉండే,కావూరి హిల్స్ లో ఉన్న నిందితులు సుమంత్ అండ్ గ్యాంగ్ మాధాపూర్ లో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

హరికృష్ణ మంత్రులతో మాట్లాడి నిషేధిత భూములు లిస్ట్ నుండి తొలగిస్తామని, ఇతర సెటిల్ మెంట్లు చేపిస్తామని చెప్పితే 1.8 కోట్లు ఇస్తే ఇవ్వడం లేదని సుమంత్ అతని అనుచరులు ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు ఆ కేసు కూడా రిజిస్టర్ చేయలేదు. తెలంగాణలో రేవంత్ రెడ్డి చెప్పితేనే కేసు రిజిస్టర్ అవుతుంది.

ఎవరి మీద ఎఫ్ఐఆర్ కావాలో రేవంత్ రెడ్డే చెప్తారు. ఎవరిని అరెస్ట్ చేయాలి,

ఎవరిని చేయొద్దు అని రేవంత్ రెడ్డి చెప్తున్నారు. కొండా సుష్మిత ప్రెస్ మీట్ పెట్టింది ఆగస్టు 18న, ఆ తర్వాతనే రేవంత్ రెడ్డి లండన్ నుండి ఆదేశాలు ఇచ్చిన తర్వాతనే వెంటనే ఆగస్టు 20 న మేడిపల్లి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ చేశారు. జూబ్లీహిల్స్ లో కేసు నమోదు చేయలేదని సిఐ ముత్తు యాదవ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

మరి డిసిపి రమణారెడ్డి,ఎసిపి వెంకట్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదుని ప్రశ్నంచారం.

# కౌశిక్ రెడ్డిపై వేటు తప్పదా



హైదరాబాద్, ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో జరిగిన గొడవ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సీటుపై చర్చకు దారితీస్తోంది. కడియం శ్రీహరితో వాగ్వాదం, అనుచిత సైగలు చేశారన్న ఆరోపణలతో స్పీకర్ ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు. ఎథిక్స్ కమిటీ లేకుండానే..కౌశిక్‌రెడ్డి అంశాన్ని ఎథిక్స్ కమిటీకి ఫార్వర్డ్ చేయడమేంటంటూ బీఆర్ఎస్ క్వశ్చన్ చేస్తూ వచ్చింది. ఎథిక్స్ కమిటీ కౌశిక్‌రెడ్డి నుంచి వివరణ తీసుకుంటుందా.? మందలింపుతో సరిపెడుతుందా? లేక కఠిన చర్యలకు సిఫారసు చేస్తుందా.? అన్నది ఉత్కంఠగా మారింది. అయితే ఎథిక్స్ కమిటీ విచారణ జరిపి సిఫారసు చేయడం ఒక దశ. దానిపై స్పీకర్, సభ నిర్ణయం తీసుకోవడమనేది సెకండ్ ఎపిసోడ్. కాబట్టి ఇప్పుడే కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవి ఉంటుందో.? ఊడుతుందో.? చెప్పలేం. కానీ.. వేటు పడితే ఏంటన్న చర్చ మాత్రం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది.ఒకవేళ వేటు వేసే సిచ్యువేషన్ ఉంటే..కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చినా..లేదా ఏదైనా చట్టపరమైన ప్రక్రియ ద్వారా హుజూరాబాద్ స్థానం ఖాళీ అయినా..అక్కడ మరోసారి ఉప ఎన్నిక తప్పదన్నదే ఇప్పుడు ఇంట్రెస్టింగ్ పాయింట్. బీఆర్ఎస్ హయాంలో అక్కడ ఉప ఎన్నిక జరిగింది. ఇప్పుడు మరోసారి బైపోల్ వస్తే మాత్రం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ బలాబలాల పరీక్షగా మారే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ ఎథిక్స్ అస్త్రంపై బీఆర్ఎస్ ఎదురుదాడి మొదలుపెట్టింది.కాంగ్రెస్ అంతర్గత పోరు నుంచి జనం దృష్టిని మరల్చేందుకే కౌశిక్‌రెడ్డి ఇష్యూను మరోసారి తెరపైకి తెచ్చారంటున్నారు బీఆర్ఎస్. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉండగా..ఓ వైపు అధికార పార్టీ మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్..ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యల దుమారం నడుస్తుంటే..కౌశిక్‌రెడ్డి అంశంపై ఎథిక్స్ కమిటీ భేటీ కావడం పక్కా అటెన్షన్ డైవర్షన్ గేమే అంటోంది కారు పార్టీ. అంతేకాదు సీఎం సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తనను కూడా కమిటీ ముందు ప్రస్తావిస్తామంటోంది బీఆర్ఎస్. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ కేవలం ఒక ఎమ్మెల్యే కేసుగా కాకుండా..రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నం చేస్తోందన్న చర్చ సాగుతోంది.ఒకవేళ కౌశిక్‌రెడ్డిపై వేటు పడి..హుజూరాబాద్ ఉపఎన్నిక వస్తే..కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారనుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల తీర్పుగా బీఆర్ఎస్ ప్రచారం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు బీఆర్ఎస్‌కు కూడా తమ రాజకీయ బలం ఎంతో చూపించుకునే వేదికగా మారొచ్చు. ఎథిక్స్ కమిటీ దగ్గర మొదలైన వ్యవహారం..చివరికి హుజూరాబాద్ ఎన్నికల బరిలోకి వెళు లేక అసెంబ్లీ హాల్ లోపలే సమసిపోతుందా అనేది సస్పెన్స్‌గా మారింది.అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి దూకుడు. ప్రభుత్వంపై వరుస విమర్శలు..వివాదాస్పద వ్యాఖ్యలు..సస్పెన్షన్లతో ఆయన ఇప్పటికే పేరు పలుసార్లు వార్తల్లోకి నిలిచారు.

# దివ్యాంగులకు కాంగ్రెస్ దగా..

## ఒక్కొక్కరికీ రూ.66 వేలు బాకీ పడ్డ రేవంత్ రెడ్డి:

### మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఉదయం సమర శంఖారావం సభ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పక్ష ఉపనేత సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవ రెడ్డి, దేవీ ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఉద్దేశించి మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణలో ఉన్నది దయలేని ప్రభుత్వం. దివ్యాంగుల పట్ల కనీస మానవత్వం కూడా లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఆనాడు దివ్యాంగుల కష్టాలను అర్థం చేసుకున్న కేసీఆర్ గారు, నెలకు కేవలం రూ. 500గా ఉన్న పెన్షన్‌ను 8 రెట్లు పెంచి రూ. 4,016 చేశారు. వారిని ఓటర్లుగా కాదు, కుటుంబ సభ్యులుగా చూసుకున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆసరా పెన్షన్ల కోసం సుమారు రూ. 54 వేల కోట్లు ఖర్చు చేస్తే, అందులో కేవలం దివ్యాంగుల కోసమే రూ. 10,300 కోట్లు అందజేశాం. ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్ ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇళ్లలో 5 శాతం రిజర్వేషన్, విద్యా ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించింది కేసీఆర్ గారే. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని దేశంలోనే అత్యుత్తమంగా



అమలు చేసిన రాష్ట్రంగా 2015లోనే తెలంగాణ జాతీయ అవార్డు గెలుచుకుంది. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల పెన్షన్‌ను ఒక్క రూపాయి కూడా పెంచలేదు. పైగా నెలనెలా ఇవ్వాల్సిన పెన్షన్‌ను ఒక నెల ఇస్తూ, ఇంకో నెల ఆపుతూ.. ఏకంగా మూడు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ. 6000 పెన్షన్, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.. ఇలా ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి దగా చేశారు. ఒక్క బ్యాక్‌లాగ్ పోస్టును కూడా భర్తీ చేయలేదు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచిపోయాయి. రాష్ట్రంలోని 5 లక్షల 11 వేల మంది దివ్యాంగులకు హామీ ఇచ్చిన నెలకు రూ. 6000 చొప్పున లెక్కేస్తే.. ఒక్కొక్క దివ్యాంగుడికి ఈ ప్రభుత్వం ఏకంగా 66 వేల రూపాయలు బాకీ పడింది.

# ప్రాథమిక హక్కులు

# భారత రాజ్యాంగం




187 (ఆర్టికల్ 21–ఏ విద్యకు హక్కు రాజ్యము (ప్రభుత్వము) కానశావనము ద్వారా చర్చించులో ఆరు నుండి పదునాలుగు సంవత్సరములను కలిగిన జాల బాలికలందరికి ఉచితంగాను, నిర్బంధంగాను విద్యను గరుపవవలెను

ఆర్టికల్ 22 : కొన్ని సందర్భాలలో అరెస్టు మరియు నిర్బంధం నుండి రక్షణ –(1) అరెస్టయిన ఏ వ్యక్తిని గాని, అట్టి అరెస్టుకు గల కారణాలను వీలైనంత త్వరితంగా అతనికి తెలియజేయకుండా కస్టడీలో నిర్బంధించరాదు. కాను కోరిన న్యాయవాది సలహా పొందుటకు,. అట్టి న్యాయవాది చేత ప్రతివాదము చేయించుకొనుటకు అతనికి గల హక్కును నిరాకరించరాదు.

(2) అరెస్టయి, కస్టడీలో నిర్బంధించబడిన ప్రతి వ్యక్తిని అట్టి అరెస్టయినప్పటి నుండి ఇరువది నాలుగు గంటల లోవల, అరెస్టు చేయబడిన స్థలము నుండి ఇక్కడికి అత్యంత సమానంలోగల మేజిస్ట్రేటు కోర్టుకు అతనిని తీసుకొనిపోవుటకు అవసరకాలం మినహాయించి, మేజిస్ట్రేటు ముందు హాజరు వరచాలి. అట్టి వ్యక్తిని, మేజిస్ట్రేటు నుండి ప్రాధికారం పొందకుండా సదరు కాలావధికి మించి కస్టడిలో వుంచరాదు.

(3) క్లాజు (1), (2) లలో వున్న దేదియూ, –

(ఎ ) తత్సమయంలో శత్రు దేశమునకు చెందిన ఎవరైనా వ్యక్తికి; లేక

(బి) ప్రివెంటివ్ డిటెన్షన్ నిర్దేశించు ఏదైనా శాసనం క్రింద అరెస్టు చేయబడిన లేక నిర్బంధించబడిన ఎవరేని వ్యక్తికి వర్తించదు.

(4) ప్రివెంటివ్ డిటెన్షన్ నిబంధించు ఏ శాసనం గాని, –

(ఎ) హైకోర్టు జడ్జీలుగా వున్న లేదా వుండివున్న లేదా అర్హత కలిగిన వ్యక్తులతో కూడిన సలహా బోర్డు అట్టి మూడు నెలలు ముగియడానికి ముందు అట్టి నిర్బంధనమునకు చాలినంత కారణమున్నట్లు తాము అభిప్రాయపడుతున్నామని రిపోర్టు చేస్తే తప్ప.

అయితే, క్లాజు (7) లోని సబ్–క్లాజ్ (బి) క్రింద ఏదైనా పార్లమెంటు శాసనము ద్వారా నిర్ణయించిన గరిష్ఠ కాలావధికి మించి ఏ వ్యక్తినైనను నిర్బంధించుటకు అధికారమీయదు; లేదా

(బి) క్లాజ్ (7) లో సబ్–క్లాజ్లు (ఎ), (బి) ల క్రింద పార్లమెంటు చేసిన ఏదేని శాసనిక నిబంధనలను అనుసరించి అట్టి వ్యక్తి నిర్బంధించబడితే తప్ప, మూడు నెలలకు మించిన, దీర్ఘకాలంపాటు ఒక వ్యక్తిని నిర్బంధించుటకు అధికారం నీయదు.

(5) ప్రివెంటివ్ డిటెన్షన్ కు నిబంధించు ఏదేని శాసనం క్రింద చేయబడిన ఉత్తరువు ననుసరించి ఎవరేని వ్యక్తిని నిర్బంధించినపుడు అట్లు ఉత్తరువునిచ్చు అధికారి, ఆ ఉత్తరువుకు గల కారణాలను ఆ వ్యక్తికి వీలైనంత త్వరితంగా తెలియజేయవలెను. ఆ ఉత్తరువుపై విన్న వించుకొనడానికి అతనికి సత్వర అవకాశం కల్పించవలెను.

(6) క్లాజు (5) లో పేర్కొబడిన ఉత్తరువు చేయు అధికారి,

ప్రజాహితమునకు విరుద్ధమని తలచు సంగతులు వెల్లడించవలెనని ఈ క్లాజులోని దేదియూ అపేక్షించదు.

(7) పార్లమెంటు కాననం ద్వారాయి

(ఎ) రైలు (4) క్రీంద్ సబ్ క్లాజి (ఎ) నిబంధనలకు అనుసరించి కలహా బోరు అభిప్రాయం పొందకుండా వెండి ఏదైనా కానడం క్రింద మూడు నెలం కాలావధికి మించిన దీర్ఘకాలం పాటు ఒక వ్యక్తిని నిర్బందంలో వుంచుటకు గల పరిస్థితులు, కేసు తరగతి లేదా తరగతులను

(బి) ప్రివెంటివ్ డిటెన్షన్కు నిబంధించు ఏదేని శాసనం క్రింద ఏదేని కోవరం లేదా కోవలకు చెందిన కేసులలో ఎవరేనీ వ్యక్తిని నిర్బంధించు గరిష్ట కాలావధి, మరియు

(సి) క్లాజు (4) లోని నట్–క్లాజు (ఎ) క్రింద పరిశీలన లో నలహా బోర్డు అనునరించవలసిన ప్రక్రియలను విహితపరచవచ్చును.

రాజ్యాంగంలోని 22వ ఆర్థికలు ఏకపక్ష అరెస్టు మరియు నిరోధం నుండి వ్యక్తులకు రక్షణ కల్పిస్తున్నది. భారత రాజ్యాంగంలోని 21వ ఆర్థికలు, వ్యక్తుల ప్రాణ, వైయక్తిక స్వాతంత్ర్యాలకు (Right to life and personal liberty) రక్షణ కల్పించగా, 22వ ఆర్థికలు, అక్రమ అరెస్టు (arbitrary bitrary arrest) మరియు నిరోధముల (detention) నుండి పౌరులకు రక్షణ కల్పిస్తున్నది. అయితే, ప్రభుత్వం కాననం ద్వారా స్థాపించబడిన కార్యవిధానమును (ప్రక్రియను) అనుసరించుట ద్వారా, వ్యక్తుల ప్రాణ, వైయక్తిక స్వాతంత్ర్యాలను (life and personal liberty) వారించవచ్చునని అయితే, అట్టి కార్యవిధాన ప్రక్రియ యుక్తమైనదీ, న్యాయమైనది, హేతుబద్ధమైనదీ అయివుండాలని పేర్కొంటున్నది. వ్యక్తుల ప్రాణ, వైయక్తిక స్వాతంత్ర్యాలను హరించుటకు ప్రభుత్వం, అనునరించవలసిన కార్యవిధానము (ప్రక్రియను) 22వ ఆర్టికలులో పొందుపరచబడింది.

22వ ఆర్టికలులో రెండు భాగాలు వున్నాయి. మొదటిది క్లాజులు (1) మరియు (2). ఇవి. సాధారణ నేర శాననాల క్రింద వ్యక్తుల అరెస్టు, నిరోధములను గురించి వివరిస్తాయి. రెండవది (4) నుండి (7) వరకుగల క్లాజులు. ఇవి నివారక నిరోధక (ప్రివెంటివ్ డిటెన్షను) శాసనాల క్రింద అరెస్టులు నిరోధాలను గురించి వివరిస్తాయి.

కాగా క్లాజు (3) 22వ ఆర్థికలులోని క్లాజు (1) మరియు క్లాజు (2) లకు మినహాయింపు కాజు. క్లాజులు (1), (2) లలో పేర్కొనబడిన అరెస్టు, నిరోధములు సివిలు అరెస్టులకు వర్తించదు.

22వ ఆర్టికలులో క్లాజులు (1) మరియు (2) లు, అరెస్టయిన వ్యక్తికి నాలుగు హక్కులకు హామీఇస్తున్నవి .

1) (ఎ) అరెస్టు చేయబడిన వ్యక్తికి వీలైనంత త్వరితముగా అతని అరెస్టుకుగల కారణాలను తెలియజేయాలి. అధికారులు, సమాచారం తెల్పుటలో ఆలస్యము చేసినచో, దానికి మాన్యత (valid reasons) గల కారణాలను చూపాలి.

(బి) అరెస్టయిన వ్యక్తికి, తాను కోరిన న్యాయవాది సలహా పొందుటకు, అట్టి చేయించుకొనుటకు హక్కు వుండాలి.

(2) ఈ క్లాజు మరి ఇతర రెండు హక్కులను వివరిస్తున్నాయి. అలెస్టైయిన ప్రతి వ్యక్తికి నొక్కు వుంది. (1) సలహా బోరు అభిప్రాయము పొందకుండా 2 నెలలకు మించి నిరోధించబడకుండుటకు

ఏర్పాటు చేయాలి. (2) సముచిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన సిఫారసుల ప్రకారం, నెలహా బోర్డు

(3) సముచిత హైకోర్టులో పదవియందున్న న్యాయమూర్తి నలహా బోర్డుకు చైర్మనుగా

(4) సలహా బోరులో మరో ఇదరు సభ్యులు వుండాలి. వారు నముచిత హెకారులో వదవి యందున్న లేదా పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులై వుండాలి.

ఈ సబ్–కాజు, సలహా బోరు అభిప్రాయం పొందకుండా 3 నెలలకు మించి ఏ వ్యక్తినైనను ఈ 44వ రాజ్యాంగ నవరణ 22(4) వ ఆరికలు కాజు (7) లోని నబ్–కాజు (ఎ)ను తొలగించింది. నిరోధించవచ్చునని నిబంధించుచున్నది.

22వ ఆర్టికలులోని క్లాజు (5), నిరోధించబడుట (డిటెన్యూ) కు వర్తించు హక్కులను వివరిస్తుంది :-

(1) నిరోధమునకు ఉత్తరువు చేయు ప్రాధికారి నుండి సాధ్యమైనంత త్వరితంగా తన నిరోధ (డిటెన్షను) కారణాలను తెలుసుకొనడానికి నిరోధించబడిన వ్యక్తికి హక్కు వుంటుంది.

(2) నిరోధించబడిన వ్యక్తి, సాధ్యమైనంత త్వరితంగా, నిరోధ వుత్తరువు (డిటెన్షను ఉత్తరువు) పై అపీలు చేసుకొనుటకు హక్కు, కలిగివున్నాడు,

22వ ఆర్టికలులోని క్లాజు (6), 22(5) క్లాజుకు మినహాయింపు (exception to clause (5) of

అదే 22వ ఆర్థికలులోని (5) వ క్లాజు ప్రకారం, నిరోధక ఉత్తరువు చేయు ప్రాధికారి ఏ సంగతులు వెల్లడించుట ప్రజాహితమునకు విరుద్ధమని తలచునో ఆసంగతులను అతడు వెల్లడించనవసరం లేదు.

22(7) ఆర్టికలు -- ఇలా చెబుతోంది :

(1) పార్లమెంటు శాసనం ద్వారా నలహాబోర్డు అభిప్రాయం పొందకుండానే, మూడు నెలలకు మించిన కాలవధిపాటు ఒక వ్యక్తిని నిరోధించడానికి గల పరిస్థితులను మరియు తరగతి/తరగతుల కేసులను నిర్ణయించవచ్చును.

(2) పార్లమెంటు, శాసనం ద్వారా, ఏదేని ప్రివెంటివ్ డిటెన్షను చట్టం క్రిందనైనను. ఏదేని నిరోధపు తరగతి /తరగతులు కేసుల క్రింద ఏ వ్యక్తినైనను ఎంత గరిష్ట కాలపరిమితి మేరకు నిరోధించవచ్చునో, ఆ గరిష్ట కాలవరిమితిని నిర్ణయించవచ్చును.

(3) పార్లమెంటుకు, 22(4) వ ఆర్టికలు క్రింద, సలహా బోర్డు పాటించవలసిన కార్యవిధానం (ప్రక్రియ) నిర్ణయించే అధికారం వుంది.

ఎంలేని వ్యక్తికి విధించు నిరోధపు గరిష కాలానిర్ణయించవచ్చును (1) పార్లమెంటు ఏరేసి ప్రివెంటివ్ డి పెడను చట్టం క్రింద ఏడేసి తరగతి లేదా తరగతుల కేసులో

బడింది. కొంతమంది పారమెంటేరియను 21వ అరికలును తీ వంగా విమర్శించారు. ఇది కేవలం ప్రాణ, వైయక్తిక స్వాతంత్ర్యాలను హరించుల నుండి చర్మల తీసుకోకుండా కార్యనిర్వాహక స్రమును నిరోదిస్తున్నదని విమర్శించారు. వ్యక్తి పాణ స్వాతంత్ర్యం వారించు నిరోధక కాననము వాలి. అది ఏ షరతులు, నిబంధనలు లేకుండా వుండాలి తాను సముచితమని చావించు వరిసితుల నేనను ఒక వ్యక్తిని అరెను చేయు లేదా నిరోధించడాన్ని నిబందించు కాననము చేయుటకు భారత రమెంటుకు సంపూర్ణ అవకాశం లబించింది.

అభివరించారు సనం ద్వారా సాపిత ప్రక్రియ" (Due process of Law) అను పదబంధ 21వ ఆర్థికలు వున్నా దీనికి, 22 వ ఆర్థికలు. ఒకరకమైన పరిహారమని డా అంబేద్కరు సారాంశమును, 22వ అరికలు క్రింద నిబంధించబడిన రక్షణలను ప్రవేశపెటడం ద్వారా సాధించడం జరిగింది. ఈ ఆరికలు, పారమెంటు పెనను మరియు వివిధ రాష్ట్ర శాసన మండలుల అధికారితలపైనను పరిమితులు విధించడానికి ఉదేశించబడింది. డా. అంబేద్కరు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం, 22వ శాసనవిరుద్ధ, నిరంకుశ స్వాతంత్ర్యమును హరించు కార్యవిధానాలను రూపొందించునపుడు నిబంధనలను దృష్టి మందుంచుకోవాలి. మేనకాగాంధీ ముప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం, ప్రివెంటివ్ డిటెన్షను కాననాలు, రాజ్యాంగంలోని 14,19,21 వ ఆర్టికల్స్ కోరబడిన న్యాయ, నముచిత, యుక్త కార్యవిధానాలను రూపొందించాలని వుంటుంది. అంటే ప్రివెంటివ్ డిటెన్షను శాసనం ద్వారా నిర్ణయించబడు, వ్యక్తుల అరెస్టు నిర్బంధాల కార్య విధానం, నముచితమైనదీ, న్యాయమైనదీ మరియు హేతుబద్ధమైనదై వుండాలి..

సాధారణ క్రిమినలు శాసనాల క్రింద అరెస్టైన వ్యక్తి హక్కులు (ఆర్టికలు 22(1) మరియు (2)ర సాధారణ క్రిమినలు కాననాల క్రింద అరెస్టైన వ్యక్తులకు ఈ క్రింది

హక్కులుంటాయి.

(1) అరెస్టైన వ్యక్తికి తన అరెస్టుకు కారణాలను తెలుసుకొనే హక్కు

(2) తాను ఎంపిక చేసుకొనిన న్యాయవాది ద్వారా కోర్టుకు, ప్రాధికారులకు విన్నపాలు చేసుకొనుటకు హక్కు

(3) 24 గంటల లోపల మేజిస్ట్రేటు ఎదుట హాజరువరచబడే హక్కు.

(4) మేజిస్ట్రేటు ఉత్తరువు లేకుండా 24 గంటలకు మించి ఏ నిర్బంధంలో వుంచరాదను హక్కు ఈ హక్కులను గురించి సంగ్రహంగా తెలుసుకొందాం.

1. అరెస్టైన వ్యక్తికి తన అరెస్టుకుగల కారణాలను, తెలుసుకొనే హక్కు :–ఒక వ్యక్తి అరెస్టయినపుడు తనను ఏ కారణాలపై అరెస్టు చేస్తున్నారో. ఆ కారణాలను అతనికి తెలియజేయడం) అతనీని అరెస్టు చేస్తున్న పోలీసు అధికారి బాధ్యత. అరెస్టయిన వ్యక్తి, తన ప్రతివాదాన్ని

రూపొందించుకొవడానికి తన ఆరెసుకుగల కారణాలను అతను తెలునుకొని వుండాలి అనుక ఇశీన్త్రవ తెలియజేయకపోయినలో అటీ ఆలస్యమునకు దారితీసిన కారణాలను గురించి పోలీసులు

2. తాను ఎంపిక చేసుకొనిన న్యాయవాది ద్వారా కోరుకు, ప్రాధికారులకు విన్సేపా చేసుకొనుటకు హక్కు :–అరేనయిన ప్రతి వ్యక్తి రాను ఎంపిక చేసుకొనిన న్యాయవాది ద్వారా కేసులో ప్రతివాదము చేసుకొనుటకు వాక్కు కలిగివున్నాడు. వున్నేనారా బాబూన్ ఎూ. హోమ్ సెక్రటరీ, సేట్బుహాం(A×= 1979 ాజ 1377) కేసులై సుప్రీంకోరు తన పేదరికం కారణంగా న్యాయసేవలకు పొందుటకు సొంత న్యాయవారిని రాజ్యాంగబద హక్కు కలిగివున్నాడు. న్యాయరీత్యా అతనికి న్యాయవాది యొక్క సేవలను అందించుట అవసరమైనచో, అతనికి న్యాయవాదిని నమకూర్చుటకు, ప్రభుత్వం రాజ్యాంగ రీత్యా బద్ధమైనదని నియమించుకోలేని ప్రతి నిందిత వ్యక్తి ప్రభుత్వం నమకూర్చు ఉచిత న్యాయ సేవలను పొందుల అభిప్రాయవడింది.

3. 24 గంటలలోపల మెజిస్ట్రేటు ఎదుట హాజరుపరచబడుటకు అరెసయిన వ్యతికి హక్కు–ఆరికలులో అపేక్షించబడినట్లు అరెనయిన వ్యక్తిని మెజిసేటు ముందు హాజరు పరచకుండా 24 గంటలు సేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ ఎూ. అబుల్ నమద్ (AIR 1962 SC 1506) [1]కసులో సుప్రీంకోరు 22(2) గడిపినచో అటు తర్వాత వెంటనే, ఆ వ్యక్తి, విడుదల చేయబడుటకు హక్కు కలిగి వుంటాడు. ఇని పేర్కొనింది. గానుపాటి కేశవ రెడి ఎూ. నపీనుల్ హనన్ కేసులో హోమీ మిస్త్రీ అవు వ్యక్తిని బొంబాయిలో అరెస్టు చేసి, ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ సమక్షంలో ప్రవేశపెట్టడానికి ఉత్తర్ ప్రదేశ్ రాజధాని అయిన లక్నోకు తీసుకొనివెళ్ళారు. ఈయన శాసనసభ విశేష హక్కులను ఉల్లంఘించినందుకు సంజాయిషీ చెప్పవలసివుండింది. అయితే ఆరెస్టయిన తరువాత వ్యక్తిని 24 గంటల లోవల మెజిస్ట్రేటు నమక్షంలో హాజరు పరచలేదు. ఇది రాజ్యాంగంలోని 22 వ ఆర్టికలుకు ఉల్లంఘనగా నిర్ణయిస్తూ, సుప్రీంకోర్టు నదరు నిందితుడిని విడుదల చేయవలసిందిగా ఆదేశించింది.

4. మెజిస్ట్రేటు ఉత్తరువు లేకుండా 24 గంటలు దాటి, ఏ వ్యక్తిని (Detention) నిర్బంధంలో వుంచరాదు :– స్టేట్ ఆఫ్ వంజాబు ఎూ. అజైబ్ సింగ్ (AIR 1953 SC 10) కేసులో సుప్రీంకోరు అవహరించుకపోయిన వ్యక్తిని పట్టుకొని అవహరించుకొనిపోబడిన వ్యక్తులను పట్టుకొని తిరిగీ అప్పగించే (Recovery and Restoration Act) చట్టం, 1949లోని 4వ సెక్షను క్రింద అరెస్టు చేయడం. రాజ్యాంగంలోని 22 వ ఆర్టికలులోని క్లాజులు (1) మరియు (2) యొక్క అర్థంలో అరెస్టు, నిర్బంధంల క్రిందకు రాదని అభిప్రాయపడినది.

సి.బి.ఐ. VS. అనువమ్ జె.కులకర్ణి, (1992)3 ాజజ 141 ఈ కేసులో, ఒక వ్యక్తి క్రిమినలు ప్రొసీజరుకోడులోని 57 వ సెక్షను క్రింద అరెస్టు చేయబడినపుడు ఆయనను 24 గంటల లోపల మెజిస్ట్రేటు ముందర హాజరు పరచాలి.

# చాచిన మట్టి చేతులు

## సాహిత్యం



రెండు సంజల మధ్య దూరం నీకు ఒక రాత్రి కావచ్చు
నాకు మాత్రం ఒక పగలు

చుక్కల చీర కప్పుకుంటూ నేను చీకటి బురఖా విప్పుకుంటూ
నువ్వు

వెలుగు నీడల రాకపోకల కోసం ఒకే స్టేషన్లో ఎదురెదురుగా
యిద్దరం
చాచుకుంటూ వస్తున్న మన రెండేసి చేతుల్ని చూసి గట్టిగా
వాటేసుకుంటామనే అనుకుంటారంతా తీరా దగ్గర కొచ్చేక
రెండేసి రైలు పట్టాల్లా పరస్పరాభిముఖంగా పక్క పక్క నుంచే
అటు నువ్వూ, ఇటు నేనూ
సంజ నుంచి సంజ దాకా ఎటు నుంచి ఎటయినా ఒక
సుదీర్ఘ యాత్ర

బతుకంతా ఆరుబయిలయిన నాకు శరీరాన్ని కప్పలేని చింకి
పాతల మీది కోపం గుడ్లప్పగించి చూసే సూర్యుడి మీద
కలుగుతుంది.

ఒకప్పటి ఎర్రని నా శరీరఛాయ గురించి ఎవరు చెబుతారు?
మండుటెండలో పాలిచ్చిన అమ్మ తప్ప నల్లని బొగ్గు
ఎర్రతనానికి మండే కొలిమి ఒక్కటే సాక్ష్యం

తీసేకొద్దీ మొలిచే కలుపు మోసేకొద్దీ పెరిగే బరువు ఎడతెగని
వేడిమీ వెలుతురూ
నడుము వంగినంత సులువుగా పొద్దు కుంగదు
పగలంతా పురిటి నొప్పుల నిరీక్షణే రాత్రిసాని వచ్చే వేళక్కాని
సుఖ ప్రయాణం మొదలు కాదు నాకు సుఖమంటే కాలిన
బొగ్గు మీద కాసిన్ని నీళ్ళు చల్లడమే

అంతరంగమంతా అంత:పురమైన నీకు కాపలా కాస్తున్న
గోడల మీది కోపం నీడ నిచ్చే కప్పుమీద కలుగుతుంది

నాన్న ఛాతీ మీద నర్తించిన నీ చిట్టిపాదాల స్వేచ్ఛ
గురించి ఎవరు చెబుతారు?
కాళ్ళూ, చేతులూ సాగదీసి నలుగు పెట్టిన అమ్మ తప్ప పక్షి
ఎగిరిందని చెప్పడానికి అలసిన రెక్కలే సాక్ష్యం

వయసొచ్చే కొద్దీ ఘోషా అవయవాలు పెరిగే కొద్దీ సిగ్గు
ఎక్కడ తడిమినా చీకటే

ఒళ్ళప్పగించినంత మాత్రాన తెల్లవారదు

రాత్రంతా ఇంటిదొంగల అప్పగింతలే పగటి ప్రియుడు
చుంబిస్తే కాని బండి కదలదు
నీకు కదలికంటే
చెక్కిలి మీది కన్నీటి చుక్క పెదవుల మీద పడటమే
మనం
కలిసే చోట విడిపోతున్నామా?

విడిపోయే చోట కలుస్తున్నామా?
ఒక సంజ తొలిపలుకు మరొక సంజ మలిపలుకు
మధ్యలో రెండు విషాదారంభ కావ్యాలు
అంటనంటూనే అలుముకుంటాడు నన్ను అలుముకుంటూనే అంటనంటాడు నిన్ను
ఒకడు తరుముతాడు ఇంకొకడు తలుపులు మూస్తాడు
నేను–
గుండెల మీదా, గుడిసె మీదా కప్పులేని దాన్ని నీ ఒంటి మీదే కాదు, నీ ఇంట్లోనైనా నీడల చారల్ని చూస్తే ఈర్ష్యపడతాను.
నాలుగ్గోడలక్కర్లేదు కాని ఒక్క నీడ కావాలి ఒళ్ళు దాచుకోవడానికి అరచేతి నీడ కావాలి.
ద్వారబంధాలు అక్కర్లేదు కాని ఒక్క ద్వారం కావాలి తల ఎత్తి లోనికెళ్ళినా తగలని ద్వారం కావాలి

తరుముకొచ్చే పగటికాపు వాకిలి నుంచే తోక ముడవాలి

నువ్వు–

ఒంటి కప్పు మీద వున్న హక్కు ఒంటి మీద లేనిదానివి
అలాగని చీరల్ని తగలెయ్యకు తెల్లని నీ వితంతు వస్త్రం మీద నల్లని చుక్కలన్నీ నేనే

నీ గోడల్ని కూల్చేసుకో కాని, అరచేతులు జాగ్రత్త వాటి మీద పండిన నా గోరింటాకు నీడలున్నాయి.

తలుపుల్ని తన్నేసెయ్ నీ పాదాలు జాగ్రత్త చీకటి ధూళితో పాటు నా వెండివెన్నెల గజ్జెలున్నాయి.

ఎన్నాళ్ళీ ఎదురెదురు బెదురు ప్రయాణాలు?
నాజూకైన స్వప్నాల్లో నాలుగు బాహువులు కలవనే కలవ్వు నా దాకా వస్తే బరి తెగించిన కలనొక దాన్ని బయిట పెడతాను: ఎర్రని రెండు సంజల మధ్య దూరాన్ని పండిన రెండు పెదవుల మధ్య దూరానికి కుదించినట్లు.
అప్పుడు
అడ్డంగా చిరునవ్వికి వికసించక చస్తుందా?


## Advertisment Tariff

| | | |
|---|---|---|
| కలర్ ఫుల్ పేజీ (బ్యాక్) | : | రూ.50,000/- |
| కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్) | : | రూ.30,000/- |
| కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 20,000/- |

### బ్లాక్ & వైట్

| | | |
|---|---|---|
| ఫుల్ పేజీ | : | రూ.30,000/- |
| ఆఫ్ పేజీ | : | రూ. 20,000/- |
| క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 10,000/- |

**Cell : 9381205266**
**8977022449**

## విలేకరులు కావలెను

తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న
**జన సమయం**
పక్షపత్రికకు
తెలంగాణలోని అన్ని నియోజక వర్గాల నుండి
**విలేకరులు కావలెను**
ఆసక్తి కలిగినవారు సంప్రదించండి
**సెల్ : 9381205266**
**8977022449**

# ఆరోగ్య ప్రదాయిని.. ఎర్రటి క్యారెట్!

ఆరోగ్యం

క్యారెట్ కేవలం రుచికరమైన కూరగాయ మాత్రమే కాదు, పోషకాల గని. పచ్చిగా సలాడ్‌లా తిన్నా, జ్యూస్‌గా తాగినా లేదా కూరగా వండుకున్నా శరీరానికి ఇది అందించే ప్రయోజనాలు అపారం. క్యారెట్‌లోని ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు.

**ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు:**

కంటి చూపు మెరుగుదల: క్యారెట్‌లో పుష్కలంగా ఉండే బీటా-కెరోటిన్ శరీరంలో విటమిన్-ఎ గా మారుతుంది. ఇది రేచీకటి, కంటి పొడిబారడం వంటి సమస్యలను నివారించి చూపును పదునుగా ఉంచుతుంది.

**రోగనిరోధక శక్తి:**

ఇందులోని విటమిన్-సి మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరంలో తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తినిస్తాయి.మెరిసే చర్మం: క్యారెట్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు పునరుద్ధరణ పొంది ముడతలు, మచ్చలు తగ్గుతాయి. చర్మానికి సహజమైన కాంతి లభిస్తుంది.

**జీర్ణ వ్యవస్థకు మేలు:**

ఇందులో అధికంగా ఉండే ఫైబర్ (పీచు పదార్థం) మలబద్ధకం సమస్యను నివారించి జీర్ణక్రియను సుగమం చేస్తుంది.

**గుండె ఆరోగ్యం బిపి నియంత్రణ:**

పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది, అలాగే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



బరువు నియంత్రణ: క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపు నిండిన భావన కలుగుతుంది, ఇది బరువు తగ్గాలనుకునే వారికి త్తమ ఎంపిక. పోషకం ప్రయోజనంవిటమిన్ ఎ (బీటా-కెరోటిన్) కంటి ఆరోగ్యం, చర్మ సంరక్షణవిటమిన్ సి రోగనిరోధక శక్తి పెంపు

**పొటాషియం బిపి నియంత్రణ,**

గుండె ఆరోగ్యం

డైటరీ ఫైబర్ జీర్ణక్రియ మెరుగుదల, కొలెస్ట్రాల్ తగ్గుదల రోజువారీ స్నాక్స్ స్థానంలో ఒక పచ్చి క్యారెట్ లేదా ఉదయాన్నే ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల స్వల్ప కాలంలోనే మంచి మార్పులను గమనించవచ్చు.

# చేదు కాదు... ఆరోగ్య నిధి!

చేదుగా ఉన్నా ఆరోగ్యానికి అమృతం లాంటిది కాకరకాయ. పోషకాల గనిగా పరిగణించే కాకరకాయను రెగ్యులర్‌గా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల లభించే ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన ప్రత్యేక



చేదులో ఉన్న తీపి నిజం: కాకరకాయ ఆరోగ్య ప్రయోజనాలు చాలామంది కాకరకాయ అనగానే దాని చేదు రుచి వల్ల దూరంగా ఉంటారు. కానీ, ఆయుర్వేదంలోనూ మరియు ఆధునిక వైద్య శాస్త్రంలోనూ కాకరకాయకు ఉన్న విశిష్ట స్థానం వేరు. శరీరంలోని విష పదార్థాలను తొలగించడం నుండి రక్తంలో చక్కర స్థాయిలను నియంత్రించడం వరకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది.

**ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు:**

మధుమేహ నియంత్రణ: కాకరకాయలో ఉండే 'చారంటిన్' (Charantin) మరియు 'పోలీపెప్టైడ్-పి' అనే కాంపౌండ్లు ఇన్సులిన్ తరహాలో పనిచేసి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను సహజంగా తగ్గిస్తాయి.

కడుపులోని పురుగులు ఒ జీర్ణక్రియ: క్రమం తప్పకుండా కాకర రసం లేదా వంటకాలు తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. కడుపులోని నులిపురుగులు, క్రిములు నశిస్తాయి.

చర్మానికి రక్షణ: కాకరకాయలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి రక్తశుద్ధికి తోడ్పడతాయి. ఇది పింపుల్స్, తామర, తామర లాంటి చర్మ సమస్యల నివారణకు సహాయపడుతుంది.

కాలేయ ఆరోగ్యం: కాకరకాయ రసం కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది, శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపి ఫ్యాటీ లివర్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

చెడు కొలెస్ట్రాల్ తగ్గింపు: రక్తనాళాల్లో పేరుకుపోయే కొవ్వును తగ్గించి, రక్తప్రసరణ సరిగ్గా జరిగేలా చూస్తుంది. దీనివల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

బరువు తగ్గడంలో సహాయం: క్యాలరీలు చాలా తక్కువగా ఉండటం, నీటి శాతం ఎక్కువ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఉత్తమమైన ఆహారం.

**పోషకం ప్రాముఖ్యత / ఉపయోగాలు**

చారంటిన్ ఒ పాలిపెప్టైడ్-పి రక్తంలో చక్కెర స్థాయిల శీఘ్ర నియంత్రణ

విటమిన్ సి ఒ ఎరోగనిరోధక శక్తి, చర్మం మరియు కంటి ఆరోగ్యంఫైబర్ (పీచు పదార్థం) మలబద్ధకం నివారణ, జీర్ణక్రియ మెరుగుదల

ఇనుమురక్తహీనత తగ్గుదల

ఎలా తీసుకోవాలి?

వారానికి కనీసం రెండు సార్లు కాకరకాయ కూర లేదా వేపుడు రూపంలో తీసుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు ఉదయాన్నే కొద్దిగా నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపిన కాకర రసం తాగడం వల్ల త్వరిత ఫలితాలు ఉంటాయి.

# వేదిక భారత్.. ఆతిథ్యం అఫ్గానిస్థాన్! క్రీడలు

సెప్టెంబరు 13 నుంచి భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ క్రీడా ప్రపంచంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలో ఆట ప్రారంభం కాకముందే, ప్రసార హక్కుల విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మూడు టీ20ల సిరీస్ మ్యాచ్‌లను న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగానే నిర్వహించనున్నారు. అఫ్గానిస్థాన్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన హోమ్ వేదికలు అందుబాటులో లేకపోవడంతో, ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ ప్రకారం ఈ సిరీస్‌కు భారత్‌నే తమ తటస్థ వేదికగా ఎంచుకుంది. దీంతో మ్యాచ్‌లు భారతదేశంలో జరుగుతున్నప్పటికీ, టోర్నీ అధికారిక ఆతిథ్య బోర్డు బాధ్యతలను మాత్రం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ACB) వహిస్తోంది. వివాదానికి కారణం: పాకిస్థాన్ 'ట్రాన్స్‌గ్రూప్' ఎంట్రీసాధారణంగా భారత జట్టు ఆడే ద్వైపాక్షిక సిరీస్‌ల మీడియా హక్కులను బీసీసీఐ నిర్వహిస్తుంది. కానీ ఇది అఫ్గాన్ హోమ్ సిరీస్ కావడం వల్ల, మీడియా హక్కులను విక్రయించే పూర్తి అధికారంాజదీ చేతికి వెళ్లింది.ాజదీ తమ గ్లోబల్ మీడియా రైట్స్ సిండికేషన్ పార్ట్‌నర్‌గా లాహోర్ (పాకిస్థాన్) కేంద్రంగా పనిచేసే 'ట్రాన్స్‌గ్రూప్' సంస్థను అధికారికంగా ఎంపిక చేసింది. ట్రాన్స్‌గ్రూప్ సంస్థకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ాజదీ)తో పాటు పాకిస్థాన్ సూపర్ లీగ్ (ూూా)తో సుదీర్ఘ వాణిజ్య అనుబంధం ఉంది. భారత జట్టు ఆడే మ్యాచ్‌ల అంతర్జాతీయ ప్రసార బాధ్యతలు పాకిస్థాన్ సంస్థ చేతికి వెళ్లడంతో సోషల్ మీడియాలో తీవ్ర నిరసనలు, చర్చలు వెల్లువెత్తాయి. ప్రసారాల పంపిణీ ఇలా..

పాకిస్థాన్ సంస్థకు గ్లోబల్ సిండికేషన్ బాధ్యతలు దక్కినప్పటికీ, భారతీయ వీక్షకులకు ప్రసారాలు నేరుగా అందుబాటులో ఉండేలా హక్కుల పంపిణీ జరిగింది:

విభాగంప్రసార భాగస్వామి




డిజిటల్ స్ట్రీమింగ్ (భారత్)

టీవీ ప్రసారాలు (భారత్)

గ్లోబల్ రైట్స్ సిండికేషన్ (పాకిస్థాన్)

మీడియా ప్రొడక్షన్ ూ360

సిరీస్ షెడ్యూల్ (ఢిల్లీ వేదికగా)

మొదటి టీ20: సెప్టెంబరు 13

రెండో టీ20: సెప్టెంబరు 15

మూడో టీ20: సెప్టెంబరు 17

భారత్–అఫ్గాన్ ద్వైపాక్షిక టీ20 సిరీస్ చరిత్రలో ఇదే తొలిసారి కావడం, 2024లో బెంగళూరులో జరిగిన చివరి మ్యాచ్ 'డబుల్ సూపర్ ఓవర్' థ్రిల్లర్‌గా ముగియడంతో క్రీడాపరంగా ఈ సిరీస్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# "హైవాన్" మూవీ ట్రైలర్ రిలీజ్

## సినిమా







అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న సినిమా "హైవాన్". సరికొత్త థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగిటివ్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు అక్షయ్ కుమార్. "హైవాన్" సినిమా సెప్టెంబర్ 11న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "హైవాన్" మూవీ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ ట్రైలర్ లో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ మధ్య పోరాటం హైలైట్ గా నిలుస్తోంది. నెక్స్ట్ ఏం జరుగుతుంది అని ఆసక్తిని రేపే సన్నివేశాలతో ట్రైలర్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. ఒక యూనిక్ థ్రిల్లర్ మూవీని థియేటర్స్ లో చూడబోతున్న అనుభూతిని ట్రైలర్ తో కలిగించారు డైరెక్టర్ ప్రియదర్శన్. అక్షయ్ కుమార్ ఇప్పటిదాకా ఆయన కెరీర్ లో కనిపించనంత డార్క్ అవతార్ లో ఈ చిత్రంలో కనిపించారు. సైఫ్ అలీఖాన్ దివ్యాంగుడిగా ఛాలెంజింగ్ రోల్ ప్లే చేస్తున్నారు. వీరి మధ్య జరిగే సంఘర్షణ ఉత్కంఠ రేపుతోంది. వీరి పోరాటంలో విజయం ఎవరిది ? అనేది సినిమాలో చూడాలి. బోమన్ ఇరానీ జడ్జిగా, సయామీ ఖేర్ పోలీస్ అధికారిగా కనిపించి ఆకట్టుకున్నారు. శ్రియా పిల్గాంకర్, షరీబ్ హష్మీ ఇతర కీలక పాత్రల్లో మెరిశారు. ఇప్పటికే రిలీజ్ చేసిన "హైవాన్" ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడు ట్రైలర్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. "హైవాన్" మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండటం విశేషం. ఈ చిత్రాన్ని నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్ హై క్వాలిటీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. నటీనటులు – అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్, బోమన్ ఇరానీ, సయామీ ఖేర్, శ్రియా పిల్గాంకర్, షరీబ్ హష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# రోమాంచకం" మూవీ ట్రైలర్ లాంచ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు "రోమాంచకం" చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకాస్ట్యూమ్ డిజైనర్ కీర్తన మాట్లాడుతూ – ఈ సినిమా కోసం నేను డిఫరెంట్ గా కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేందుకు ప్రయత్నించాను. అందుకు మా అమ్మ, అమ్మమ్మ వాళ్ల చీరలు కట్ చేసి కొత్త కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఈ సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు మేము కొత్త వాళ్లం అనే ఫీల్ ను రానీయలేదు మా డైరెక్టర్, ప్రొడ్యూసర్. "రోమాంచకం" సినిమా మీ అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ వాసుకి వైభవ్ మాట్లాడుతూ – నేను సందీప్ వంగా గారిని అభిమానిస్తాను. మీలాగే ఆయన సినిమాలను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేశాను. భద్రకాళీ సంస్థలో పనిచేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. నాకు తెలుగు పూర్తిగా రాదు. అయినా ఈ సినిమా చూస్తూ నేలపై పడి నవ్వుకున్నాను. అంతగా నవ్వించే చిత్రమిది. మొదటి ఫ్రేమ్ నుంచి చివరి దాకా మిమ్మల్ని హిలేరియస్ గా ఎంటర్ టైన్ చేస్తుంది. మా బెంగళూరులోనూ ఈ సినిమాను సెలబ్రేట్ చేసుకుంటాం. అన్నారు.డీవోపీ పవన్ పప్పుల మాట్లాడుతూ – మా మూవీ ట్రైలర్ ను మీరంతా ఎంజాయ్ చేశారు.




అలాగే సినిమాను కూడా ఇష్టపడతారని నమ్ముతున్నాను. ఈ చిత్రానికి పనిచేసే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ వేణు గారికి, మా ప్రొడ్యూసర్స్ సందీప్ వంగా, ప్రణయ్ వంగా గారికి థ్యాంక్స్. అన్నారు. యాక్టర్ వెంకటేష్ కాకుమాను మాట్లాడుతూ – మా మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. ఈ సినిమాలో హీరో హీరోయిన్స్ కెమిస్ట్రీ కంటే మా బాయ్స్ చేసే సరదా సందడి మిమ్మల్ని ఎక్కువగా ఆకట్టుకుంటుంది. నేను ఇప్పటిదాకా చేయని క్యారెక్టర్ ఈ చిత్రంలో చేశాను. మీరంతా మా సినిమాను మరింతగా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ అనంతిక సనిల్ కుమార్ మాట్లాడుతూ – మా సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారు. మా చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. ఈ సినిమాలో హీరోయిన్ గా నేను బాగుంటానని నమ్మి అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. ఈ టీమ్ లోని అందరితో హ్యాపీగా వర్క్ చేశాను. చూసేందుకు థియేటర్స్ కు రండి.

# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయించుకోవాలి

## ఎం.పి.డి.కె. అరుణ

(మహబూబ్ నగర్,జనసమయం ప్రతినిధి)

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుందని మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె అరుణ అన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాలానగర్ మండలంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి డి.కె అరుణ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో నిమగ్నమై చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స కష్టతరమై ఖర్చులు కూడా పెరుగుతాయని తెలిపారు. తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని






అధికారులను కోరారు. స్క్రీనింగ్‌లో అనుమానిత కేసులను గుర్తించి, వారికి తదుపరి పరీక్షలు, చికిత్స అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాలు, ఉచిత లేదా తక్కువ ఖర్చుతో లభించే వైద్య సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వారం తదితర క్యాన్సర్ల లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, ఆరోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. బాలికలకు హెచ్‌పీవీ టీకాపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని కోరారు. 'ఇంట్లో తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది' అని పేర్కొన్న ఎంపీ, ప్రతి ఒక్కరూ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, మహిళలు కుటుంబ బాధ్యతలు వల్ల తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు అన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మహిళలందరికీ ఇటువంటి స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన ఎంపీ డీకే అరుణకు, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఫౌండేషన్‌కు జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రతి కేసును సున్నితంగా పరిగణించి, స్క్రీనింగ్ తర్వాత అవసరమైన తృతీయ స్థాయి చికిత్స అందేలా ఫాలోఅప్ చేయాలని సూచించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన కేసులపై ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి, సంబంధిత మహిళలు ఎక్కడ చికిత్స పొందుతున్నారు, వారికి ఎలాంటి వైద్య సహాయం అవసరమవుతోంది అనే వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థలు, వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లాలో 850 మంది ఆశా కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 14 ఏళ్లలోపు పిల్లలకు హ్పూఎ వ్యాక్సిన్ అందించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరమవుతుందని, అవసరమైన పరీక్షలను అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్దే లక్ష్యం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- 603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణపు పనులు
- 9 డివిజన్లలో యూజీడీ పనులకు నేడు భూమీపూజ
- మూడేళ్లలో నగరమంతా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తాం



మహబూబ్‌నగర్ (జనసమయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ నగర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మహబూబ్‌నగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందని, మున్సిపాలిటీగా ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న నగరం 2026లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే కీలకమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నగరంలో యూజీడీ వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఏడాది 603 కోట్లు మంజూరయ్యాయని, ముందుగా నగరంలోని తొమ్మిది డివిజన్లలో పనులకు నేడు భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే విడతల వారీగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో యూజీడీ నిర్మాణ పనులు చేపడతామని, రాబోయే మూడు సంవత్సరాల్లో నగరమంతా యూజీడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మురుగునీటిని శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయకూడదని, అందుకోసం మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మురుగునీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో మహబూబ్‌నగర్ నగరానికి అవసరమైన తాగునీటి సరఫరా, వాటర్ రిజర్వాయర్ల నిర్మాణం తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నగరానికి అవసరమైన వాటర్ రిజర్వాయర్‌ను మంజూరు చేయడంతో పాటు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే మొదటి ఫేస్ లో 200 కోట్లతో ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మరియు ముడా నిధులతో 1.50 కోట్లతో ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. నగరాలు కేవలం వాటర్ సప్లై స్కీమ్‌లు, యూజీడీ, పార్కులు, భవనాల నిర్మాణంతో మాత్రమే అభివృద్ధి చెందవని, అక్కడ నివసించే ప్రజలే నిర్మిస్తారని పేర్కొన్నారు. మౌలిక వసతులతో పాటు ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. "నాయకుడు ఎప్పుడూ ఎన్నికల కోసం మాత్రమే ఆలోచించే వ్యక్తి కాదని , నగర భవిష్యత్తు కోసం, రాబోయే తరాల కోసం ఆలోచించే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడు" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, మిత్రులు, మేధావులు, జర్నలిస్టుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఒక కోటి రూపాయలు అంటే కేవలం ఒక సంఖ్య కాదని, ఆ మొత్తంతో పిల్లల విద్య, ఆరోగ్యం, క్రీడలు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చని



అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజల సహకారం, సూచనలు, ఆశీస్సులతో అభివృద్ధి యజ్ఞాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి మంచి మెజారిటీతో గెలిపించిన మహబూబ్‌నగర్ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.మహేందర్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, నాయకులు మైత్రి యాదయ్య, మున్నూరు రవి,యాదిరెడ్డి, అబ్దుల్ హక్, గోవింద్ యాదవ్, దాసరి రఘు తదితరులు పాల్గొన్నారు.

Editor, Publisher & Owner, & Place of Publication: V. YADAMMA H.No. C154,Parvathapur Village,Ghanapur Mandal Wanaparthy Dist.Telangana - 509380, email : janasamayam@gmail.com, Cell : 9381205266,8977022449 Printed at : Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubnagar,Telangana-509001. Office : H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com